www.aakshitha.com

People's voice

# అక్షిత

AKSHITHA NATIONAL DAILY

జాతీయ దినపత్రిక

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 230 | మంగళవారం 23, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం





# సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తాం





- ఆదిలాబాద్, నిజామాబాద్ పరిశ్రమలను పునరుద్ధరిస్తాం
- చక్కెర కర్మాగారాలను తెరిపించి రైతులను ఆదుకుంటాం
- బిజెపి ప్రకటించిన పసుపుబోర్డుపై స్పష్టత కరవు
- దేవుడి పేరుతో మోసం చేస్తున్న బిజెపి
- ఎన్నికల జనజాతర సభల్లో సీఎం రేవంత్ రెడ్డి

2లో



## అకాల వర్షాలతో పంటలకు నష్టం

రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వర్షాలతో జరిగిన పంట నష్టంపై అధికారులు సర్వే చేస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే నష్టపరిహారం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

వార్త 2లో



## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై మరోకేసు

నిత్యం వివాదాల నడుమ ఉండే గోషామహల్ బిజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై మరో కేసు నమోదైంది.

వార్త 2లో



## ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురైంది

వార్త 2లో



వార్త 2లో

## రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తారా

### సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్

సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రూ. 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదు కానీ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అంటున్నాడని ఎద్దేవా చేశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటిలే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీకు భస్మాసురహస్తం అవుతాయని హరీష్ రావు హెచ్చరించారు.



## స్వామి ఆశీస్సులతో ఎంపిగా విజయం సాధిస్తా

### భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

తనకు యాదగిరి లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, స్వామి వారి దయతో పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తానని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్యామ మల్లేష్ తమ కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీబీఐ అరెస్ట్ చేసిన కేసులో బెయిల్ ఇవ్వాలంటూ ఆమె పిటిషన్ దాఖలు చేసింది. ఇవాళ విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు మే 2కు తీర్పును రిజర్వ్ చేసింది. ఇదే కేసులో ఈడీ అరెస్ట్ చేసిన కేసులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుగుతోంది. సీబీఐ కేసులో తీర్పు రిజర్వ్ చేసిన రౌస్ అవెన్యూ కోర్టు.. ఈడీ కేసులో ఎలాంటి తీర్పు ఇస్తుందోనని తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీలో భాగంగా కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు.



## కాంగ్రెస్‌ను కూల్చే అవసరం మాకు లేదు

- ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ చరిత్ర
- బిజెపి అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం గానీ, అవసరం గానీ బీజేపీకి లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు.



వార్త 2లో

వివరాలు 6లో..



## బీజేపీ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతపై కేసు

## రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తారా

### సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రూ. 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదు కానీ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అంటున్నాడని ఎద్దేవా చేశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటిలే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీకు భస్మాసురహస్తం అవుతాయని హరీష్ రావు హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో హరీష్ రావు సమావేశం నిర్వహించారు. రైతురుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్, ఆసరా పెన్షన్ పెంపు, మహిళలకు 2,500 రూపాయల సహయం, కళ్యాణాలక్ష్మి కి తులం బంగారం, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు కాంగ్రెస్ ని ఓడించాలన్నారు హరీష్ రావు. రేవంత్ రెడ్డి అంటే మాటల కోతలు..కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలని విమర్శించారు. నాలుగున్నర నెలల్లోనే సీఎం ఏదేదో చేసినట్టు ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ అంటే కరువు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని విమర్శించారు హరీష్ రావు. 2014, 2019 రెండు సార్లు దేశంలో కాంగ్రెస్ కి ప్రతిపక్ష హోదా దక్కలేదని... మీ పాలన వద్దని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మెడలో పేగులేసుకుంటా,మానవ బాంబునై పేలుతా, డ్రాయర్ ఊడగొడుతా అంటూ సీఎం పదవికి అర్థం లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని చెప్పారు హరీష్.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని ఆరోపణలు

### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై మరోకేసు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిత్యం వివాదాల నడుమ ఉండే గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై మరో కేసు నమోదైంది. శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఆయనపై పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. సుల్తాన్‌బజార్ పీఎస్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ ఫిర్యాదుమేరకు అదే పోలీస్ స్టేషన్‌లో ఐపీసీ 188, 290 రెడ్‌విత్ 34, సిటీ పోలీస్ యాక్ట్ 21/76 సెక్షన్ల కింద కేసు పెట్టారు. రాజాసింగ్ హనుమాన్ వ్యాయామశాల వద్ద మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని అందులో పేర్కొన్నారు. ఐదు రోజుల క్రితం శ్రీరామనవమి శోభాయాత్రలో భాగంగా అఫ్జల్‌గంజ్ ఠాణాలో ఆయనపై కేసు నమోదైంది. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ నిత్యం వార్తల్లో నిలిచే రాజాసింగ్‌పై.. గత అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీ సస్పెన్షన్ వేటువేసిన విషయం తెలిసిందే. అయితే పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించడానికి కొన్ని గంటల ముందు సస్పెన్షన్ ఎత్తివేసిన పార్టీ అధిష్ఠానం మళ్లీ ఆయననే గోషామహల్ అభ్యర్థిగా బరిలో నిలిపింది. ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన.. అసెంబ్లీలో బీజేఎల్పీ నేత పదవిని ఆశించారు. అయితే మహేశ్వర్ రెడ్డికి ఆ పదవిని అప్పజెప్పడంతో అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.

## కాంగ్రెస్‌ను కూల్చే అవసరం మాకు లేదు

### ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ చరిత్ర

### బిజెపి అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యలు

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం గానీ, అవసరం గానీ బీజేపీకి లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోక్‌సభ పరిధిలో పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాపం.. కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులే దొరకట్లేదని ఎద్దేవా చేశారు. 'రాముడిపై భక్తి ఉండాలి. కానీ.. రాముడి పేరు వింటేనే బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లు భయపడిపోతున్నారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలె? బీఆర్ఎస్ గుడిని మింగే రకమయితే, కాంగ్రెస్ గుడిలోని లింగాన్ని కూడా మింగే రకం' అని నిప్పులు చెరిగారు. తనను ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుమ్మక్కు కుట్రలకు తెరదీశాయ న్నారు. మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ కుమ్మక్కై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టారని సంజయ్ ఆరోపించారు. యారన్ కొనుగోళ్లలో రూ.కోట్ల మేర దోపిడీ జరుగుతుంటే, నేతన్నలు నష్టపోతుంటే.. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? అని నిలదీశారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి బాధ్యత వహించాల్సింది బీఆరెస్సేనని అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కంపెనీల వద్ద నుంచే నూలు కొనుగోలు చేయాలని షరతు పెట్టారని, ఆ కారణంగానే నేతన్నలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలన్నా... చేనేత కార్మికుల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ఈ అంశాలపై విచారణ చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసిరారు. చేనేత కార్మికులకు ఏడాదిపాటు ఉపాధికి ఇబ్బంది లేకుండా ఆర్డర్లు ఇవ్వాలని, పాత విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలని, రూ.370కోట్లతో ప్రవేశపెట్టిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అంతకంటే ఎక్కువ మోసం జరుగుతోందని ధ్వజమెత్తారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల పరిహారం ఇస్తామన్న కేసీఆర్, కేటీఆర్ మాటలు గాలికి ఎగిరిపోయాయని మండిపడ్డారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన వడ్లన్నీ ప్రభుత్వమే కొనాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వేలాది క్వింటాళ్ల వడ్లు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ స్కూల్లోనే ట్రైనింగ్ తీసుకుని వచ్చినట్టున్నారని, దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు నిర్వహించి ఓట్లు దండుకుని, రుణమాఫీ హామీని ఎగ్గొట్టాలన్నది ఆ పార్టీ ఎత్తుగడ అని ఆరోపించారు. మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ.. రాష్ట్రంలో ప్రస్తుతం మద్దతు ధర కన్నా రూ.500తక్కువకు రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారని చెప్పారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ కు కోర్టులో చుక్కెదురైంది.

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అనారోగ్యం నిత్యా డాక్టర్ ను సంప్రదించేందుకు తనకు అనుమతి ఇవ్వాలన్న కేజీవ్రాల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. తీవ్రమైన మధుమేహం, రక్తంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గులకు సంబంధించి ప్రతిరోజూ 15 నిమిషాల పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డాక్టర్ ను సంప్రదించేందుకు అనుమతించాలని కోరుతూ అరవింద్ కేజీవ్రాల్ సోమవారం ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనకు ఇన్సులిన్ ఇచ్చేలా జైలు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.కాని, కేజీవ్రాల్ కు కోర్టు అనుమతిని నికారించింది. అయితే, కేజీవ్రాల్ కు అవసరమైన వైద్య చికిత్స అందించాలని, ఏదైనా ప్రత్యేక సంప్రదింపులు అవసరమైతే ఎండోక్రినాలజిస్ట్, డయాబెటాల జిస్టలతో కూడిన ం‌ఎఎ‌ఓ÷ూ డైరెక్టర్‌చే ఏర్పాటు చేయబడిన మెడికల్ బోర్డుని సంప్రదించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. కేజీవ్రాల్‌కు ఇన్సులిన్ ఇవ్వాలా వద్దా అనేది మెడికల్ బోర్డు నిర్ణయించనుందని తెలిపింది. వైద్య బోర్డు సూచించిన ఆహారం, అనుసరించాల్సిన వ్యాయామ ప్రణాళికపై కూడా నిర్ణయం తీసుకుంటుందని కోర్టు తెలిపింది. మెడికల్ బోర్డు సూచించిన డైట్ ఎ÷-లాన్ నుండి ఇకపై ఎటువంటి వ్యత్యాసాలు ఉండకూడదని కోర్టు జైలు అధికారులకు స్పష్టం చేసింది.

# అకాల వర్షాలతో పంటలకు నష్టం

### త్వరలోనే పరిహారం చెల్లిస్తామన్న మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వర్షాలతో జరిగిన పంట నష్టంపై అధికారులు సర్వే చేస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే నష్టపరిహారం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల వారీగా సర్వే చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై సర్వే పూర్తయిందని, రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయటానికి ఎన్నికల సంఘం అనుమతి కోరినట్లు తెలిపారు. ఇంతవరకు అనుమతి రాలేదని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని... మరోమారు కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు కాగా వానాకాలం సీజన్‌కు సరఫరాచేసే పచ్చిరొట్ట విత్తనాల టెండర్ల నిర్వహణకు అనుమతి ఇచ్చినందుకు ఎన్నికల సంఘానికి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.నారాయణపేట, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో 2,200 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. వరి, మొక్కజొన్నతోపాటు ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నట్లు తెలిపారు. రంగారెడ్డి, నిర్మల్, జనగామ జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు 920 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు మరో నివేదికలో పేర్కొన్నారు. అంటే రెండు రోజుల్లో కలిపి 3,120 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు. మెదక్, పెద్దపల్లి, వనపర్తి, జగిత్యాల, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ములుగు, మహబూబాబాద్.. తదితర జిల్లాల్లో కూడా అకాల వర్షాలతో పంటనష్టం జరిగింది. ఈ వివరాలను కూడా వ్యవసాయశాఖ అధికారులు సేకరిస్తున్నారు. పంట నష్టంపై రైతులవారీగా వివరాలను సేకరించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతు పేరు, పంట పేరు, సర్వే నంబరు, జరిగిన పంట నష్టం, పట్టాదారు పాసుపుస్తకం ఖాతా నంబరు, బ్యాంకు అకౌంట్ నంబరు, ఐఎ?ఫఎ?ససీ కోడ్, బ్యాంకు పేరు.. తదితర సమగ్ర వివరాలు సేకరించే పనిలో వ్యవసాయశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి క్రాప్ బుకింగ్ యాప్‌లో సాగు వివరాలు నమోదు చేశారు. ఆ వివరాల ఆధారంగా రైతుల వారీగా సర్వే చేస్తున్నారు. వడగళ్లు, గాలి దుమారాలు, అకాల వర్షాలతో నష్టపోయిన పంటల వివరాలపై రెండు, మూడు రోజుల్లో సర్వే పూర్తయ్యే అవకాశాలున్నాయి.

# సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తాం

### ఆదిలాబాద్, నిజామాబాద్ పరిశ్రమలను పునరుద్ధరిస్తాం

### చక్కెర కర్మాగారాలను తెరిపించి రైతులను ఆదుకుంటాం

### బిజెపి ప్రకటించిన పసుపుబోర్డుపై స్పష్టత కరవు

### దేవుడిపేరుతో మోసం చేస్తున్న బిజెపి

### ఎన్నికల జనజాతర సభల్లో సిఎం రేవంత్ రెడ్డి







**ఆదిలాబాద్/నిజామాబాద్,**

సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్ లోనే బోర్డు ఏర్పాటు అని స్పష్టంగా చెప్పకుండా నోట్ విడుదల చేశారని విమర్శించారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహిం చిన 'జనజాతర' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు. 'నిజామాబాద్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. అధికారంలోకి రాగానే చక్కెర పరిశ్రమలు పునరుద్ధరణ గురించి ఆలోచించాం. ఇం దుకోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదు. పసుపు బోర్డు ఏర్పాటుపై బాండు రాసి ఇచ్చి భాజపా ఎంపీ అర్వింద్ మోసం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి తప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. చక్కెర పరిశ్రమ, పసుపు బోర్డులను జీవన్‌రెడ్డి సాధిస్తారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. కానీ, మోదీ దేవుడిని, భక్తిని ఓట్లుగా మార్చుకుంటున్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని కాపాడాలంటే మళ్లీ కాంగ్రెస్ గెలవాలి'అని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ లో ఎంపీ అభ్యర్థిగా ఉన్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. నిజామాబాద్ లో పెండింగ్ లో ఉన్న పనులన్నీ చేసే పూచీ తనదే అని హామీ ఇచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని కూడా త్వరలో తెరిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వీలైతే సెప్టెంబరు 17లోపు చక్కెర కర్మాగారాలను తెరిపించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. గతంలో 2014 ఎన్నికల సమయంలో కవిత ఎంపీగా ఎన్నికకాక ముందు వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి చేయలేదని అన్నారు. అందుకే చైతన్యవంతం గల నిజామాబాద్ రైతులు కవితను, ఆమె జెండాను 100 మీటర్ల లోతులో పాతిపెట్టి.. 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా భయపడే పరిస్థితికి తెచ్చారని అన్నారు. వెనకటికి ఎవడో తాతకు దగ్గు నేర్పినట్లుగా రైతులను మభ్యపెట్టేటట్లుగా స్పైసెస్ బోర్డును పసుపు బోర్డుగా నమ్మబలుకుతున్నారని అన్నారు. నిజామాబాద్ రైతులకు అండగా వారి గళాన్ని పార్లమెంటులో వినిపించడం కోసం జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రభుత్వం ఏర్పడుతుందని.. ఆ ప్రభుత్వంలో జీవన్ రెడ్డి వ్యవసాయ మంత్రి అవుతారని రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించి మరీ జీవన్ రెడ్డిని వ్యవసాయ మంత్రిని చేసే బాధ్యత నాదే అని అన్నారు. చక్కెర కర్మాగారాన్ని, పసుపు బోర్డును తెచ్చే సత్తా జీవన్ రెడ్డికి ఉందని అన్నారు. అంతకుముందు ఆదిలాబాద్ జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'త్వరలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం. కొమురం భీం ఆశయ సాధనకు కృషి చేస్తాం. ఇంద్రవెల్లి ప్రాంతంలో స్మృతి వనం నిర్మిస్తాం. కుప్తి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.. కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేశాం. తుమ్మడి హట్టి వద్ద ప్రాణహిత నదిపై చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాం. దానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెడతాం అని వివరించారు. కాంగ్రెస్ ను పడగొట్టిన, ఓడగొడితే పేద ప్రజలకు నష్టం. గల్లీలో ఉన్న కేసీఆర్, ఢిల్లీలో ఉన్న మోదీ మా ప్రభుత్వాన్ని

పడగొట్టాలని చూస్తున్నారు. కేసీఆర్ ను మోదీని వంద అడుగుల లోతులో బొందపెట్టాలి, నడి రోడ్డులో ఉరి తీయాలి అన్నారు. వీళ్లిద్దరూ తోడు దొంగలు. వీళ్ళను బండ కేసి కొట్టాలన్నారు. ఆదిలాబాద్ లో ఇక్కడి విద్యార్థుల కోసం యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. ఆదిలాబాద్ లో సీసీఐ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం. ఆర్టీసీ బస్సులో మహిళకు ఉచిత ప్రయాణం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ది. ఇప్పటిదాకా రూ.1300 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించాం. రాజీవ్ ఆరోగ్య శ్రీని కేసీఆర్ రిమ్మ మత్తులో నిర్లక్ష్యం చేశారు. మన కాంగ్రెస్

ప్రభుత్వాన్ని మోదీ కూలగొట్టాలని చూస్తున్నాడు. 40 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నాం. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత పథకాన్ని చూసి కేసీఆర్, మోదీ కండ్లు మండుతున్నాయి. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే ఈ పథకాలు అమలు అవుతాయా ఆలోచించండి' అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఒక్కోసారి ఓటమి కూడా గెలుపుకు పునాది వేస్తుందని చెప్పారు సీఎం. తాను 2018 ఎన్నికల్లో ఓడిపోతే మాల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచి కాంగ్రెస్ అధిష్టానాన్ని అకర్షించి... పీసీసీ చీఫ్, సీఎం అయ్యాయని గుర్తుచేశారు. జీవన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయారని ఎంపీగా ఆయనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆరో గ్యారంటీ రుణమాఫీ పథకం చేపట్టేలోపే.. ఎన్నికల కోడ్ వచ్చిందని.. ఎన్నికల కోడ్ ముగియగానే రుణమాఫీ పక్రియ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం హామీ ఇచ్చారు. ఆగస్టు15 లోపు రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. రైతులు ఎంత పంట పండించిన 500 రూపాయిలు బోనస్ ఇచ్చి ప్రతి గింజ కొంటారని తెలిపారు. ప్రదాని మోడీ ఓటమి భయంతోనే మతాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. హిందువుల ఆస్తులు ముస్లింలకు పెడతామని మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారనని చెప్పారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నం చేస్తోంది ఆరోపించారు. దేశాన్ని మత సామరస్యానికి చిహ్నంగా ఉండేలా రాజ్యాంగం చేసిందన్నారు సీఎం.





# నూతన ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి





ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి( చంపాపేట్ డివిజన్ న్యూస్)

చంపాపేట డివిజన్ పరిధిలోని దుర్గ నగర్ కాలనీ నందు ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మదేవి సింహవాహనం బలిపీఠం పోతాలింగం శిఖరం నూతన ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఇట్టి కార్యక్రమంలో శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు చీర శ్రీనివాస్, చీర సురేష్,ఇమ్మిడి బీరప్ప,చీర గణేష్,సిద్దాల నర్సింహా, బెజవాడ గణేష్, ఇమ్మిడి శ్రీశైలం, ఇమ్మిడి రాములు, ఇమ్మిడి సింగమయ్య, చీర శ్రీశైలం, చీర శివకుమార్,చీర తిరుమలేష్, సిద్దాల పొచయ్య, చీర రవి, చీర ఓంప్రకాశ్ ,ఇమ్మిడి కృష్ణ,ఇమ్మిడి జంగయ్య మరియు పలువురు నాయకులు సుంకోజు కృష్ణమాచారి, అంజిరెడ్డి,సదానంద్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేంద్ర గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేస్తున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి శ్రీ ఈటల రాజేందర్ గెలుపు కొరకు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ ఎస్ కే డి నగర్ పరిధిలోని నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, కాంతారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం దుబ్బాక గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శుభకోటి శశి కృష్ణమాచారి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిఎసిఎస్ డైరెక్టర్ బిజెపి సీనియర్ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి గ్యాస్ సత్యనారాయణ కంబాలపల్లి సైదులు శుభకోటి శ్రీకాంత్ కాందూరి నరేష్ వేముల శివ కంబాలపల్లి శ్రీనివాస్ ఏలూరి రవి యాదాసు లక్ష్మణ్ కొమ్ము యాదయ్య కట్కూరి బిక్షపతి కునూరు సుధాకర్ కడగంచి జంగయ్య సుర్వి హరిబాబు కట్కూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరిన అచ్చిన సైదులు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిఆరెస్ పార్టీ నాయకులు అచ్చిన సైదులు పార్టీ కి రాజీనామా చేసి బోడిగే అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డా.బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ బీజేపీ కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బోడిగే అంజయ్య గౌడ్,ఉయ్యాల ప్రశాంత్ గౌడ్,అంతటి నరేష్ గౌడ్,సిద్దగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు వేణారెడ్డి

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ, నిబద్ధత సేవలందిస్తున్న నాయకుడు కొప్పుల వేణారెడ్డి అని మాజీమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల వేనారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెడ్ హౌస్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేనారెడ్డి తో గత 50 సంవత్సరాలుగా అనుబంధం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డితో సహా అనేకమంది ముఖ్యమంత్రులు, మంత్రులు వేనారెడ్డిని పేరు పెట్టి పిలుస్తారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కాకుండా అన్ని రాజకీయ పార్టీలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడు వేనారెడ్డి అన్నారు. సూర్యాపేట తుంగతుర్తి రెండు నియోజకవర్గాల్లో ప్రతి గ్రామంలో 50 మందిని పేరు పెట్టి పిలువగల మేదా సంపన్నుడు వేనారెడ్డి అని కొనియాడారు. పదేళ్లు పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పల కాపాడుకున్న ఘనత వేనారెడ్డిదే అన్నారు. కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న వేనారెడ్డి ఉన్నత పదవులు అధిరోహించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, నాయకులు అంజద్ అలీ, చకీలము రాజేశ్వర్ రావు, ధరావత్ వీరన్న నాయక్, పోలగాని బాలు గౌడ్, రుద్రంగి రవి, మాద నవీన్, రావుల రాంబాబు, వీర్ల వాసు, పోలేపోయిన నరసయ్య యాదవ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన సీపీఎం నాయకులు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో వర్షం కారణంగా నాని పోయిన వడ్లను మార్కెట్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. వెలిమినేడు ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దేశ బోయిన స్వరూప నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. నానిన ప్రతి గింజను కొనాలన్నారు. అదే విధంగా పండ్ల తోటలు రాలి నష్టపోయిన రైతులకు కూడా వెంటనే పరిహారమివ్వాలని, నీరు లేక పంట ఎండిన రైతులకు కూడా నష్టపరిహారమివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అరూరు శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, నెలికంటి నరసింహ, సుర్కంటి బుచ్చిరెడ్డి, పాపిరెడ్డి, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు...

### అంకితభావంతో పని చేయాలి...

### జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీనివాస్...

జనగామ/ బచ్చన్నపేట/ కొడవటూరు, అక్షిత ప్రతినిధి:

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, అంకితభావంతో పని చేసినప్పుడే సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ భగవాన్ దాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువు పాత్ర అతి కీలకమైందని, పదవీ విరమణ సందర్భంగా విద్యార్థులను వీడడం అతి బాధాకరమని ఆయన అన్నారు కొడవటూరు పాఠశాలలో గత ఆరు సంవత్సరాలు పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా పనిచేసిన నేతి కొప్పుల అరుణ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల పిల్లలను, ఉపాధ్యాయులను విడిపోవుటకు ఎంతో బాధాకరంగా ఉందన్నారు. విరమణ పొందిన అరుణ దంపతులకు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా తోట రాజు, ఎస్ ఓ రమేష్, సీఎంఓ నరసింహారావు. బచ్చన్నపేట మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కొడవటూరు పాఠశాల ఉపాధ్యాయులు డి.బాల మల్లయ్య, ఎం.యాదగిరి, సీఎం.శరత్ కళాదీవి బి.శ్రీనివాస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్



వరంగల్, అక్షిత బ్యూరో:

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీలు బండ ప్రకాశ్, బస్వరాజ్ సారయ్య కలిసి వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ వరంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ప్రావిణ్యకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు.

## నామినేషన్ దాఖలు చేసిన పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి



వరంగల్ , అక్షిత బ్యూరో:

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలి సెట్ నామినేషన్ ను డాక్టర్ కడియం కావ్య దాఖలు చేశారు.ఈ రోజు ఉదయం మొదటగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ,కేఆర్ నాగరాజు,దొమ్మటి సాంబయ్యలతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య కి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## ఎంపి అభ్యర్థి నామినేషన్ కు బయల్దేరిన బీఆర్,ఎస్ కార్యకర్తలు



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ ఎంపీ స్థానానికి బిఆర్ఎస్ తరుపున సుధీర్ కుమార్ నామినేషన్ కు వరంగల్ తూర్పు నుండి హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుద్వారా లో పూజలు నిర్వహించిన మధుయాష్కి గౌడ్



వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి



టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ వనస్థలిపురంలోని గురుద్వారాను సందర్శించారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ ఐక్యమత్యంగా కలిసి ఉండటమే దేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి , గజ్జి భాస్కర్ యాదవ్ , సిపిసిసి క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు , కుట్ల నర్సింహ యాదవ్ లింగాల కిషోర్ గౌడ్ ,జిట్టా సురేందర్ రెడ్డి , మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి విద్యా రెడ్డి పుల్లయ్య , ఖదీర్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# చూపుడు వేలు

చూపుడు వేలు పైకి చూపడం బోధనా అధికారానికి సంకేతం. ఇది రాఫెల్ రచించిన 'ఏథెన్స్ పాఠశాల'లో ప్లేటో చిత్రణలో కనిపిస్తుంది. 'అంబేద్కర్ చూపుడువేలు/ భారతదేశ ఆత్మగౌరవానికి/ చెరగని చారిత్రక గుర్తు/ పార్లమెంటును ప్రశ్నిస్తున్న/ అంబేద్కర్ చూపుడువేలు/ చరిత్ర చెరిగిపోయే/ చాక్‌పీస్ రాత కాదు' అంటారు రచయిత కత్తి పద్మారావు. చూపుడు వేలు దేశ భవిష్యత్‌కు దిక్సూచి. ఇది దేశ భవిత దిశను నిర్ణయిస్తుంది. లోక్‌సభ ఎన్నికలు-2024 ప్రారంభానికి గుర్తుగా గూగుల్ సైతం చూపుడు వేలుపై సిరా గుర్తు వేసిన చిహ్నంతో వున్న డూడుల్‌ను ఏప్రిల్ 19న విడుదల చేసింది. ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఎడమచేతి చూపుడు వేలుకు సిరా చుక్క పెడతారు.



అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల పండగ ప్రారంభమైంది. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 97 కోట్ల మంది ఓటర్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకునే ఎన్నికలివి. 18వ లోక్‌సభ కోసం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు దశల్లో 543 ఎంపీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓటు వేసిన ప్రతి ఒక్కరూ 'నేను ఓటు వేశానోచ్' అన్నట్టుగా చూపుడు వేలు సగర్వంగా చూపుతారు. కానీ, మన ఓటు సద్వినియోగం అయిందా అన్నదే ప్రశ్న. అంతేకాదు, ఓటు హక్కు వినియోగించుకోడానికి చాలామంది ఆసక్తి చూపరు. కొందరు ప్రలోభాలకు లొంగిపోతారు. మరికొందరిలో దీనివల్ల ఉపయోగం ఏముందిలే అన్న ఉదాసీనత.

కానీ, ఇవి దేశ భవితను నిర్ణయించే ఎన్నికలు. గత ఐదేళ్లుగా పాలకులు చెప్పింది విన్నాం. చేసింది చూశాం. ఇప్పుడు మన వంతు. 'మన భవిష్యత్‌కు మనమే రూపురేఖలు దిద్దుకోవాలి' అంటాడు షేక్స్పియర్. చూపుడు వేలితో సరైన తీర్పు చెప్పాల్సిన సమయం ఇది. మైనారిటీలపై విద్వేష రాజకీయాలను క్రమపద్ధతిలో వ్యాప్తి చేయడం ద్వారా భారతదేశ వైవిధ్యాన్ని నాశనం చేసేందుకు తెగబడింది మోడీ ప్రభుత్వం. 'అజ్ఞానాన్ని కడుక్కోమన్న ప్రతిసారి/ అంధకారపుగెవుల్లో తోయడానికే ఎత్తులేస్తాడు గాని/ ఇదిగో మరకని వేలెత్తి చూపనిస్తాడా?!/ చూపుడు వేలుపై ప్రశ్నను మొలవనిస్తాడా??' అంటారు కవి పల్లిపట్టు నాగరాజు. వారి తప్పులు ఎత్తి చూపకూడదు. వారిని ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. అందుకే మనకు 'చూపుడు వేలు' వుండకూడదని మోడీ పరివారం కోరుకుంటోంది. 'సిరా చుక్క మౌనం పాటిస్తే/ సార చుక్క రాజ్యమేలుతుంది/ మేధావులు మౌనంగా ఉంటే/ మూరు?లు రాజ్యమేలుతారు' అంటాడో కవి. ఎందరెందరో మహామహుల త్యాగాల పునాదులపై ఏర్పడిన ఆధునిక భారత గణతంత్రం మనుగడ సాగిస్తుందా? జమిలి ఎన్నికలు, ఒకే దేశం-ఒకే ఎన్నిక వంటి నినాదాలు, విధానాల మాటున అధ్యక్ష తరహా పాలనకు, ఆ తరువాత ఆర్ఎస్ఎస్, బిజెపి కోరుకునే ఫాసిస్ట్ హిందూ దేశంగా మారబోతుందా? అన్నది ఈ దేశ ప్రజల ముందున్న ప్రశ్న. మోడీ తిరిగి గద్దెనెక్కితే, ఇవే చివరి ఎన్నికలైనా ఆశ్చర్యపోనక్కర్లేదన్న పలువురి మాటనూ కొట్టిపారేయలేం. 'నీ చూపుడువేలు/ ఇంకా మావైపునకే చూపిస్తోంది/ నడకలో, నడతలో/ ఏదో అపసవ్యం/ పసిగడుతోంది' అంటాడు కవి ఆనంద. మన నడకలో, నడతలో నవ్యతను సంతరించుకోవాలి. పదేళ్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల ఒంటివేలు విప్లవానికి ఇది నాంది. 'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అంటాడు కాళోజీ. మన చూపుడువేలుపై వేయించుకునే సిరా చుక్క కోట్లాది జనానికి దిక్సూచి కావాలి. ఇదే స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగిస్తే%ెూ% ఆధునిక భారతదేశం కాపాడబడుతుంది. 'ప్రతి ముప్పై సంవత్సరాలకి బతుకు తాలూకా ఆలోచన మారుతూ ఉంటుంది. సినిమా వాళ్లు దాన్ని ట్రెండ్ అంటారు. వ్యాపారవేత్తలు ఫ్యాషన్ అంటారు. రాజకీయ నాయకులు తరం అంటారు. మామూలు జనం జనరేషన్ అంటారు. కాని ప్రతి జనరేషన్‌లోనూ ఓ కొత్త థాట్‌ని ముందుకు తీసుకువెళ్లే వాడు మాత్రం ఒక్కడే వస్తాడు. వాడే టార్చ్ బేరర్' అని ఓ సినిమా డైలాగ్. ప్రజా సమస్యలు చట్టసభల్లో ప్రతిధ్వనించాలి. ప్రజా సమస్యలను వినిపించే వేల గొంతుకలు కావాలి. ఇలాంటి గొంతుకలే ఈ దేశాన్ని ముందుకు నడిపించే నిజమైన టార్చ్ బేరర్స్. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, భిన్నత్వంలో ఏకత్వం యొక్క గాయపడిన విలువలకు ఇదే ఔషధం. భారత్‌ను గెలిపిద్దాం మనమూ గెలుద్దాం!!

## చైనా నుంచి పెరిగిన భారత దిగుమతులు




న్యూఢిల్లీ :

చైనా దిగుమతులపై ప్రేలాపణలు చేసే బిజెపి సర్కార్ ఆ దేశం ఉఉత్పత్తుల కొనుగోళ్లను మరింత పెంచింది. విదేశీ వస్తువులను భారీగా అడ్డుకుంటామని.. స్వదేశీ భజనా చేసే పాలకులు ఆచరణలో మరో విధంగా వ్యవహారిస్తున్నారు. పొరుగు దేశం చైనా నుంచి భారత్ దిగుమతులు అమాంతం పెరగడమే ఇందుకు నిదర్శనం. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో చైనా నుంచి భారత్ 101.75 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.50 లక్షల కోట్లు) విలువ చేసే దిగుమతులు చేసుకుందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు చెబుతున్నాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 3.29 శాతం పెరిగాయి. చైనా నుంచి ఇతర ప్రపంచ దేశాల దిగుమతులు క్షీణించగా.. భారత దిగుమతులు పెరగడం గమనార్హం. ఆ దేశానికి భారత ఎగుమతులు 8.07 శాతం పెరిగి కేవలం 16.67 బిలియన్ డాలర్లు (రూ.1.38 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. ఎగుమతులు తక్కువగా ఉండి.. దిగుమతులు పెరగడంతో భారత్‌కు 85 బిలియన్ డాలర్లు(రూ.7 లక్షల కోట్లు) పైగా వాణిజ్య లోటు నమోదయ్యింది. కాగా.. మరోవైపు 2023 క్యాలెండర్ సంవత్సరంలో చైనా దిగుమతులు 5.5 శాతం తగ్గాయి. భారత ఎగుమతులు 7.1 శాతం పెరిగాయి. ముడి ఇనుప ఖనిజం, పత్తి నూలు, క్వార్ట్జ్, ముడి అల్యూమినియం ఉత్పత్తులు చైనాకు అధికంగా ఎగుమతి చేయబడ్డాయి. చైనా నుంచి దిగుమతి చేసుకున్న వాటిల్లో అన్ని రకాల మెషనరీలు ఉండగా.. వీటి వాటా 50 శాతంగా ఉంది. ప్లాస్టిక్, రసాయనాలు, స్టీల్, స్టీల్ ఉత్పత్తులు, ఎరువులు అధికంగా దిగుమతి అయ్యాయి.

## ఇకపై అన్ని వయస్సుల వారికి వైద్య బీమా : ఐఆర్‌డిఎ వెల్లడి

న్యూఢిల్లీ :

వైద్య బీమా పాలసీ కొనుగోలుకు వయస్సు నిబంధనను ఎత్తివేస్తూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎ) నిర్ణయం తీసుకుంది. పాలసీ కొనుగోలు చేయడానికి గల వయో పరిమితి నిబంధనను తొలగిస్తున్నట్లు పేర్కొంది. ఇక నుంచి వైద్య బీమా పాలసీని వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ఇంతకు ముందు గరిష్టంగా 65 ఏళ్ల వరకు మాత్రమే వైద్య బీమా తీసుకునే వీలుండేది. సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక పాలసీను ఆవిష్కరించాలని ఐఆర్‌డిఎ సూచించింది. వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చానెల్ ఏర్పాటు చేయాలని పేర్కొంది. తాజా నిర్ణయాన్ని బీమా కంపెనీలు స్వాగతించాయి.

# ఐటిలో 64వేల ఉద్యోగాలు ఫట్

### టాప్ 3 కంపెనీల్లో భారీగా కుదింపు

### కొత్త నియామకాలపై నీలినీడలు

### టెక్ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనలు

న్యూఢిల్లీ :

**దేశంలోని దిగ్గజ ఐటి కంపెనీలు వేలల్లో ఉద్యోగుల కుదింపునకు పాల్పడ్డాయి. ఇటీవల స్టార్టప్ నుంచి పెద్ద కంపెనీల వరకూ తేడా లేకుండా దాదాపు అన్నింటిలోనూ ఉద్వాసనలు కొనసాగుతున్నాయి. ఉన్న ఉద్యోగులు మానెయ్యడం లేదా తొలగించబడిన స్థానాల్లో ఆయా సంస్థలు కొత్త వారిని తీసుకోవడం దాదాపు మానేశాయి. అగ్రశ్రేణి మూడు ఐటి కంపెనీల్లో ఒక్క ఏడాదిలోనే ఏకంగా 64,000 మంది పైగా సిబ్బందిని కుదించుకున్నాయి. వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ పొదుపు చర్యల్లో భాగంగా తొలగింపులకు పాల్పడటం గమనార్హం. దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారుకోనుందన్న అంచనాల నేపథ్యంలో ఈ చర్యలకు పాల్పడుతుం డొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.**

గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), ఇన్ఫోసిస్, విప్రో కంపెనీల్లో 64వేల పైగా ఉద్యోగులు తగ్గారు. దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టిసిఎస్‌లో ఒక్క ఏడాదిలోనే 13,249 మంది ఉద్యోగులు తగ్గి.. 2024 మార్చి ముగింపు నాటికి 6,01,546కు కుదించబడ్డారు. రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 3,43,234 నుంచి 3,17,240కి క్షీణించింది. ఈ కంపెనీలో ఏడాదిలోనే 25,994 మంది కోత పడ్డారు. మరో దిగ్గజ ఐటి కంపెనీ విప్రోలో 2023 మార్చి ముగింపు నాటికి 2,58,570 మంది సిబ్బంది ఉండగా.. ఈ ఏడాది మార్చి ముగింపు నాటికి 2,34,054కు కుదించబడ్డారు. దీంతో ఒక్క ఏడాదిలోనే 24,516 మంది ఉద్యోగులు తగ్గారు.

దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో పెద్దగా డిమాండ్ లేకపోవడానికి తోడు అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటి సర్వీసులకు గిరాకీ తగ్గింది. మరోవైపు అన్ని కంపెనీలు పొదుపు చర్యలకు దిగినట్లే ఐటి సంస్థలు అదే బాటలో నడుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటి కంపెనీలకు ప్రధానంగా బ్యాంక్‌లు కస్టమర్లుగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంక్‌లు తమ సాఫ్ట్‌వేర్‌ను మార్చుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. అత్యవసరం అయితే తప్పా మార్పులు చేపట్టడం లేదు. ఇది ఐటి కంపెనీల నియామకాలపై కొంత ప్రభావం చూపుతోంది.

ఐటి, బిపిఒ, విద్యా, రిటైల్, వైద్య తదితర రంగాల్లో ఉద్యోగాల సృష్టిలో మందగమనం చోటు చేసుకుంటుందని ఇటీవల ఓ రిపోర్ట్ వెల్లడించింది. ఏడాదికేడాదితో పోల్చితే 2023 డిసెంబర్‌లో నైపుణ్యవంతుల ఉద్యోగ (వైట్ కాలర్) నియామకాల్లో ఏకంగా 16 శాతం క్షీణత చోటు చేసుకుందని నౌక్రీ.కమ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ ఇటీవల వెల్లడించారు. ఐటి నియామకాల్లో పూర్తి రికవరీ కోసం దీర్ఘకాలం వేచి చూడాల్సిందేనని పేర్కొన్నారు. బిపిఒ, విద్యా, రిటైల్, వైద్యం వంటి రంగాల్లో నియామక విశ్వాసాలు తగ్గాయని నౌక్రీ.కమ్ వెల్లడించింది. ఆయా రంగాల్లో రిక్రూట్‌మెంట్స్ వరుసగా 17 శాతం, 11 శాతం, 11 శాతం, 10 శాతం చొప్పున క్షీణతను చవి చూశాయి. ఐటి రంగం నియామకాల్లో ఏకంగా 21 శాతం పతనం చోటు చేసుకుందని తెలిపింది. మరోవైపు కొత్త ఉద్యోగాలపై గంపెడు ఆశలు పెట్టుకున్న నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. లక్షల రూపాయలు పోసి టెక్ చదువులు పూర్తి చేసిన వారిలో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. దీంతో దేశంలో నైపుణ్యవంతుల నిరుద్యోగం పెరుగుతోంది.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

బిజినెస్..

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు రూ.16,512 కోట్ల లాభాలు

HDFC BANK

ముంబయి :

దేశంలోనే అతిపెద్ద ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 37.1 శాతం వృద్ధితో రూ.16,512 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో కంపెనీ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 24.5 శాతం పెరిగి రూ.29,077 కోట్లకు చేరింది. వడ్డీయేతర ఆదాయం రూ.18,166 కోట్లుగా చోటు చేసుకుంది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.8,731 కోట్లుగా ఉంది. త్రైమాసిక ఫలితాల సందర్భంగా ఆ బ్యాంక్ 2023-24కు గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.19.5 డివిడెండ్‌ను ప్రకటించింది. మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.26 శాతం నుంచి 1.24 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పిఎలు 0.33 శాతానికి పరిమితమయ్యాయి.

## ఇప్పట్లో ఎలన్ మస్క్ భారత పర్యటన లేనట్లే..!

న్యూఢిల్లీ :

టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్ భారత పర్యటన వాయిదా పడింది. విద్యుత్ కార్ల తయారీ సంస్థకు చెందిన అతి ముఖ్యమై బాధ్యతల కారణంగా తన పర్యటన ఆలస్యమవుతోందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించనున్నారని వెల్లడించారు. భారత్‌లో టెస్లా పెట్టుబడుల అంశమై ఏప్రిల్ 21, 22న భారత్‌కు రానున్నట్లు తొలుత తెలిపారు. ప్రధాని మోడీతో భేటీ కానున్నారని పేర్కొన్నారు. భారత టెస్లా ఇవి కార్ల పెట్టుబడులకు వీలుగా ఇటీవల మోడీ సర్కార్ ఎలన్ మస్క్‌కు అనుకూలంగా ఇవి పాలసీని ప్రకటించిన విషయం తెలిసిందే.



# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం...

### రైతులకు ధైర్యం చెబుతున్నాం...

### జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని తెలియ జేస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఉన్నతాధికారులకు తెలిపారు.సోమవారం సాయంత్రం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పై హైదరాబాద్ నుండి సివిల్ సప్లయ్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆర్.ప్రసాదరావు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల డైరెక్టర్లు మూర్తి, ప్రశాంత్ లతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్ లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...ధాన్యం కొనుగోళ్లు సజావుగా, ప్రశాంతంగా నిర్వహిస్తున్నామన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అన్ని వసతులు కల్పించి 5192 రైతుల వద్ద 28,840 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, వెంటనే రవాణా చేపట్టి రైస్ మిల్స్ కు తరలిస్తున్నామన్నారు.టార్పాలిన్స్ సరిపోను ఉన్నాయన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా సిబ్బందిని అందుబాటులో ఉంచి ముందస్తుగా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.అనంతరం రాష్ట్ర సివిల్ సప్లయ్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ... 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సెంటర్ నిర్వాహకులను అందుబాటులో ఉంచుకోవాలని పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ధాన్యం లేకపోయినా కేంద్రాలను తెరిచే ఉంచాలని ఎట్టి పరిస్థితుల్లోనూ మూసి వేయరాదన్నారు. ప్రతి సెంటర్లో కోరిన విధంగా అదనపు సామాగ్రిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.రైతుల వద్ద ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నది రైతులకు అవగాహన పరచాలని తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు సహకరించాలన్నారు. మార్కెటింగ్ సివిల్ సప్లైస్ వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో దాన్యం కొనుగోళ్ళు చేపట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పౌరసరఫరాల అధికారిని రోజా రాణి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ప్రసాద్, మార్కెటింగ్ శాఖ అధికారి నరేంద్ర, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం, మెదక్ ఎంపీ గా నీలం మధు గెలుపు కాయం

### రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్న హరీష్ రావు

### డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

**సిద్దిపేట ఏప్రిల్ 22 అక్షిత ప్రతినిధి:**



అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని ఎమ్మెల్యే హరీష్ రావు అధికారం పోగానే రైతుల పేరుతో పార్లమెంట్ ఎన్నికల సమయంలో లబ్ధి పొందేందుకు రైతుల పేరుతో డ్రామాలాడుతున్నాడని డిసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. సోమవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అధికారం ఉన్నప్పుడు రైతుల పట్టించుకోని హరీష్ రావు ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తు మరోసారి రైతులను మోసం చేస్తున్నాడు. గత సంవత్సరం అకాల వర్షాల వలన సిద్దిపేట నియోజకవర్గంలో పంటలు చెడిపోతే ప్రతి రైతును ఆదుకుంటామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు రైతులను పట్టించోలేదని ,వారికీ ఎందుకు పరిహారం ఇవ్వలేదో ప్రజలకు చెప్పాలన్నారు .గతంలో రైతులు ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ లలో తీసుకెళ్తే ,ఒక్కో బస్తాకు 5నుండి 10 కిలోల తరుగు కట్ చేస్తుంటే రైతులు దిక్కు తోచని స్థితిలో ఉంటే ఎందుకు పట్టించుకోలేదని మండిపడ్డరు. అంతే కాకుండా పంట కొనుగోలు చేసి నెలలు గడిచిన రైతులకు డబ్బులు చెల్లించకుండా రైతులను గోస పోసుకున్న చరిత్ర హరీష్ రావు ధీ అన్నారు . నియోజకకర్గంలో రెండు ప్రాజెక్టులు రంగనాయక సాగర్ , అన్నపూర్ణ సాగర్ లో ఉంటే ఒకే ప్రాజెక్టుకు రెండు రకాల పరిహారాలు అందించి రైతులను ముంచింది మంత్రి హరీష్ రావు కాదా అని ప్రశ్నించారు. రంగనాయక సాగర్ కు ఆనుకోని ఉన్న భూములు ప్రాజెక్ట్ లో ముంపున గురవుతున్నాయని రైతులను భయభ్రాంతులకు గురిచేసి, తక్కువ ధరకు రైతుల నుండి బలవంతంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న మాట వాస్తవం కాదా అని అన్నారు. మీ పేరు మీద రిజిస్ట్రేషన్ అయితే మాత్రం ప్రాజెక్ట్ లో ముంపునకు గురికాకుండా, ప్రాజెక్టు డిజైన్ మార్చి ఫామ్ హౌస్ కట్టుకున్న మాట వాస్తవం కాదా అనిప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో పట్టించుని హరీష్ రావు ,ఇప్పుడు రైతులపై ముసలి కన్నీరు కారుస్తారని మండిపడ్డారు. సిద్దిపేట నియోజకవర్గంలో రెండు ప్రాజెక్ట్ లు ఉన్నప్పటికీ నీటిపారుదల శాఖ మంత్రి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ప్రతి చెరువుకు కుంటకు నీలు వచ్చే విధంగా కాలువలు ఎందుకు తవ్వించాలేదని ప్రశ్నించారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే మీ ప్రభుత్వ హయాంలో ఎందుకు పంట నష్ట పరిహారం అందించలేదో, పంటలకు బీమా కలిగిస్తానని చెయ్యలేదో రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు రైతుల పేరుతో ఎన్ని జిమ్మిక్కులు చేసినా బిఆర్ఎస్ పార్టీని రైతులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వచ్చే ఆగస్టు 15 వరకు ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు .త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాములు నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి సహకరించి వారిని అభినందించిన రెడ్డి సంఘం...

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం తిమ్మాయి పల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ మహంకాళి మాతమ్మ దేవాలయాలనీ మండల టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, పిఎ సిఎస్ చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి ,మాజీ ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య , అమాంగల్ అమ్మవారిని దర్శనం చేసు కున్నారు .అనంతరం వారికి గుడి నిర్మాణానికి సహకరించినందుకు రెడ్డి సంఘ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ మల్యాల నర్సింలు, పుట్ట బాల్ నర్స్ రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సభ్యులు నరసింహారెడ్డి దామోదర్ రెడ్డి, రాజిరెడ్డి ,గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ మూడోసారి అధికారంలోకొస్తే దేశాన్ని అమ్మేస్తాడు...

**బిజెపిని గ్రామాలలో తిరగకుండా తరిమికొట్టాలి....**

**భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి..**

**బిజెపి దేశ సంపదను దోచి విదేశీ స్వదేశీ కార్పొరేట్ శక్తులకు హెూల్ సేల్ లో అమ్మేస్తాడు ..**

**భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగరాలి..**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి...**









**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

బిజెపి అధికారంలోకి మూడోసారి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హెూల్ సేల్ గా అమ్మేస్తాడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు , మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు . సోమవారం మండల కేంద్రంలో సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ప్రచారం మునుగోడు మండల కేంద్రంలో కళాకారుల బృందంతో వాడవాడల్లో ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. అనంతరం స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూటికి 9% ప్రజల సంపదను వాళ్ల శ్రమను దోషి కొంతమంది చేతిలో పెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు . గత పది సంవత్సరాలుగా బిజెపి కార్మికులు , రైతు , పేదవాళ్లకు వ్యతిరేక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని అన్నారు . ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పౌర హక్కులను కాపాడుకునేందుకు రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పినప్పుడే మనుగడ ఉంటుందని అన్నారు. మోడీ మోసపూరిత మాటలతో మత , దేవుళ్ళ సెంటిమెంటు తో ప్రజలను మధ్యపెట్టి మోసగించి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు . బిజెపి కి ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఎమర్జెన్సీ తలపించే విధంగా పాలన ఉంటుందని అన్నారు. బిజెపి నియంతగా పాసిస్ట్ ఆలోచనతో పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు . దేశంలో ఏ పార్టీ మిగలకుండా బిజెపికి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడిన జైల్లో ఉండాలి .. ఒకే పార్టీ ఒకే మతం అనే నినాదంతో బిజెపి కండువా కప్పుకోకుంటే జైల్లో ఉండాలనే ఆలోచనతో బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజా సమస్యలను విస్మరించి అంకారపూరితంగా పరిపాలన కొనసాగించిందని అన్నారు . ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన డిమాండ్ చేశారు . అనంతరం సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని, మునుగోడు నియోజకవర్గవెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమని ఆయన అన్నారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు,సాగు,త్రాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఇండ్ల స్థలాల కోసం, కార్మికుల కోసం, గీత కార్మికుల సమస్యల కోసం, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడింది కమ్యూనిస్టు లేనని ఆయన అన్నారు.దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ కృషి చేస్తుందని, దీని ద్వారా కుల, మత, ప్రాంత విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ధ్యేయంగా బీజేపీ పనిచేస్తుందన్నారు. ఇప్పటికే సిఏఏ, పౌరసత్వరద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యా కాషాయికరణ, ఇ.డి, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగదీసుకోవడం, మేధావులను జైల్లల్లో పెట్టడం లాంటి వాటిని బలవంతంగా అమలు చేస్తుందన్నారు. బిజెపి గత ఎన్నికల ముందు రైతులను రెట్టింపు ధనవంతులను చేస్తామని చెప్పిందన్నారు. నల్ల డబ్బును బయటికి తీసి దేశ ప్రజల ఖాతాల్లో ప్రతి ఒక్కరికి 15లక్షలు జమ చేస్తామని చెప్పిందన్నారు. ఆమాట ఎక్కడికి పోయిందోనన్నారు మరోవైపు బిజెపి అధికారంలోకి వచ్చాక అవినీతికి చట్టబద్ధత కలిగించిందన్నారు. ఎలెక్ట్రోల్ బాండ్స్ రూపంల్ 1600 కోట్ల రూపాయల అవినీతి జరిగితే 800 కోట్ల రూపాయలు బిజెపికి పార్టీకి చేరాయన్నారు. భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న బూర నర్సయ్య గౌడ్ భువనగిరి పార్లమెంటు పరిధిలో చేసిన అభివృద్ధి చూయించి ప్రజల్ని ఓట్లు అడగాలని అన్నారు . ఎంపీగా ఐదు సంవత్సరాలు అవకాశం ఇస్తే అభివృద్ధి చేయని బూర నర్సయ్యకు ఈ ఎన్నికల్లో ఓటు అడిగి అర్హత లేదని అన్నారు . బిఆర్ఎస్ , కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏ నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్నాయో తెలియని అవగాహన లేని వ్యక్తులని కేవలం ప్రజాబలం లేకుండా ధన బలంతో వస్తున్న వ్యక్తులకు ఓటు వేసే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. గత 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుగా ప్రజా ఉద్యమాలలో ఉండి పోరాడిన తమకు ఒక్కసారి అవకాశం ఇస్తే నాయకునిగా కాదు సేవకునిగా పనిచేస్తానని అన్నారు.మునుగోడు నియోజకవర్గం ప్రజలందరికీ సిపిఎం చేసిన పోరాటాలు తెలుసునన్నారు. సిపిఎం పోరాటాల ఫలితంగా పేదలకు భూములు, ఇండ్ల స్థలాలు సాధించిపెట్టారన్నారు నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారని అన్నారు.. మునుగోడు నియోజకవర్గంలో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన 2009 ఎన్నికల నుండి సిపిఎం పోటీ చేస్తుందన్నారు. అందుకే నిరంతరం నిజాయితీగా, నికరంగా, అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే తమ ను ఆశీర్వదించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం , పాలడుగు నాగార్జున , పాలడుగు ప్రభావతి , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ , డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్ , జిల్లా కమిటీ సభ్యులు వెంకట రమణారెడ్డి , పద్మ , కొండ వెంకన్న , మునుగోడు మండల కార్యదర్శి మీర్యల భరత్ , సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , సాగర్ల మల్లేష్ , యాట యాదయ్య తదితరులు ఉన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

## రైతుల ఖాతాల్లో 213 కోట్ల జమ

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ జిల్లాలో రికార్డు స్థాయిలో యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేయటమే కాకుండా 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా అధికారులను అభినందించారు.2023-24 యాసంగి ధాన్యం సేకరణపై సోమవారం హైదరాబాద్ నుండి ఆయన అన్ని జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులు,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.2022-23 యాసంగి ధాన్యానికి సంబంధించి గత సంవత్సరం ఏప్రిల్ 20 నాటికి నల్గొండ జిల్లాలో 78,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి కేవలం 7 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశారని, ఈ సంవత్సరం యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకూ రెండు లక్షల 4000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా, 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజులలో సైతం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,సీజన్ చివరి వరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. నల్గొండ జిల్లాలో 2023 -24 యాసంగి ధాన్యం కొనుగోలుపై జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ కు వివరిస్తూ ఆదివారం కురిసిన వర్షానికి నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవలేదని, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,రెవెన్యూ అదనపు కలెక్టర్ ల పర్యవేక్షణ మేరకు సంబంధిత శాఖల అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయినన్ని టార్పాలిన్లు, ఇతర ఏర్పాట్లు చేయటం వల్ల వర్షానికి ధాన్యం తడవకుండా రక్షించుకోగలిగామని తెలిపారు.యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా నల్గొండ జిల్లాలో ఏ రోజు కొన్న దాన్యాన్ని ఆరోజే మిల్లులకు తరలిస్తున్నామని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 500 లారీలను ఏర్పాటు చేసి ఎప్పటి ధాన్యం అప్పుడే మిల్లులకు పంపిస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో ఏపీఎంలు, మానిటరింగ్ అధికారులతో పాటు, తహసిల్దారులు ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షి స్తున్నారని, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు ఎలాంటి సమస్యలు రాకుండా పర్యవేక్షణ చేస్తున్నారని, జిల్లా స్థాయిలో జిల్లా పౌరసరఫరాల అధికారి ,కో-ఆపరేటివ్ అధికారి, డిఆర్డిఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలుపై ప్రతిరోజు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఇచ్చే సూచనలు, ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటిస్తూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు వెల్లడించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి అన్లోడింగ్ సమస్య లేదని, ఎప్పటి దాన్యాన్ని అప్పుడే మిల్లర్లు అన్లోడ్ చేసుకునే విధంగా జిల్లా కలెక్టర్ మిల్లర్లతో తరచూ సమావేశాలు నిర్వహించి సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన వెల్లడించారు. రైస్ మిల్లర్లతో డిప్యూటీ తహసిల్దారులు, వ్యవసాయ అధికారుల సమన్వయంతో సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా కోపరేటివ్ అధికారి కిరణ్ కుమార్ ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,డిఆర్డిఓ నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.



# సూక్ష్మ పరిశీలకులది కీలక బాధ్యత





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికలలో సూక్ష్మ పరిశీలకులది కీలక బాధ్యత అని జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి,జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ అన్నారు.సోమవారం జిల్లా పరిషత్ ఆడిటోరియం హాలులో సూక్ష్మ పరిశీలకులు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో భాగంగా 374 మంది సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన పర్యవేక్షణలో కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం సూక్ష్మ పరిశీలకులు ఎన్నికలలో పాటించవలసిన నియమ నిబంధనలను ఆయన తెలిపారు. ముఖ్యంగా సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల పరిశీలకుల స్థానంలో పనిచేయవలసి ఉంటుందని, ఎన్నికల పోలింగ్ పూర్తి అయ్యేవరకు పరిశీలకులు పూర్తి అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించింది లేనిది పరిశీలించాలని, మాక్ పోలింగ్, రహస్య ఓటింగ్ విధానంలో పోలింగ్ ప్రక్రియ జరుగుతున్నది లేనిది పరిశీలించాలని తెలిపారు. అంతేకాక కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలింగ్ పార్టీ పోలింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నది లేనిది గమనించాలని, పోలింగ్ రోజున ఎన్నికల పరిశీలకులకు చెక్ లిస్ట్ లో అన్ని వివరాలు రిపోర్ట్ చేయాలని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ జెడి తో పాటు, ఎల్డీఎం శ్రామిక్ హాజరుకాగా, మాస్టర్ ట్రైనర్ బాలు సూక్ష్మ పరిశీలకు శిక్షణను ఇచ్చారు. తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# బీజేపీ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతపై కేసు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతపై కేసు నమోదైంది. ప్రచారంలో ఓ వర్గం మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించారంటూ 'ఫస్ట్ లాన్సర్' సంస్థకు చెందిన ఇమ్రాన్ షేక్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బేగంబజార్ పోలీసులు తెలిపారు. 'ఈనెల 17న సిద్ది అంబర్ బజార్ వద్ద మాధవీలత ఓ మసీదుపై బాణం ఎక్కుపెట్టి వదులుతున్నట్లు అభినయించారు. ఇది ముస్లింల మనోభావాలను దెబ్బతీయడమే'నని ఇమ్రాన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

# ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ పై అవగాహన సదస్సు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం అంగన్వాడీ సెంటర్లో సోమవారం రోజు అంగన్వాడి సూపర్వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లల తల్లులకు ఎర్లీ చైల్డ్ కేర్ఎడ్యుకేషన్ గురించి అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సత్యవతి చిన్నపిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లులకు వివరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలలో ప్రతిభ కనపరిచిన పిల్లలకు ప్రశంస పత్రాలను, అసెస్మెంట్ కార్డ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ప్రమీల,యమున రాజశ్వరి హెల్పేర్ లక్ష్మి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# కడియం కావ్య గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కొరకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవలంబించవలసిన అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో ఈనెల ఇరవైనాలుగో తేదీ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు వూగ మునిత రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ భూక్య సమ్మయ్య, మద్దెల వెంకన్న, మునావత్ రవి,నెతవత్ వీరు, రామ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచార రథాలకు ప్రారంభం







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కె. కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచార రథాలను సోమవారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయం నుండి నల్గొండ నియోజకవర్గ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీనాయక్, జిల్లా కొ ఆప్షన్ సభ్యులు మోహిన్ అలీ, జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబునాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్ధ, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు ఖాజా మొయినుద్దీన్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఏం.డి షోయబ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బిక్షం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయకుండ గత 15 రోజులుగా వ్యవసాయ మార్కెట్ను మూసి ఉంచడం దారుణం...

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు కనక రెడ్డి...
- జనగామ వ్యవసాయ మార్కెట్లో రైతులు పండించిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలి...
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ గేటు వద్ద పెద్ద ఎత్తున ధర్నా...
- ధర్నాను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి స్వంత పూచీకత్తు పై విడుదల....
- జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ కి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పిర్యాదు.....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఆరు గాలాలు కష్టించి రైతులు పండించిన ధాన్యంను కొనుగోలు చేయ కుండ గత 15 రోజులుగా జనగామ వ్యవసాయ మార్కెట్ ను మూసి ఉంచడం దారుణ మని తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు కనకారెడ్డి లు మండిపడ్డారు. సోమవారం జనగామ వ్యవసాయ గ్రేన్ మార్కెట్ గేటుకు గత 15 రోజులుగా వేసి ఉన్న తాళంను తెరిచి రైతులు పండించిన అన్ని రకాల పంటలు కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ గేటు వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు కనకారెడ్డి లు మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలో రైతులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఆరుగాలం కష్టపడి పండించిన అన్ని రకాల వ్యవసాయ పంటలను జనగామ వ్యవసాయ మార్కెట్ కు సుమారు 30 కిలో మీటర్ల దూరం నుండి వచ్చి రైతులు తమ ధాన్యాన్ని విక్రయించడా నికి తీసుకువస్తున్నారన్నారు. రైతులకు, వ్యాపారస్తులకు మద్య వచ్చిన చిన్న సమస్యను పరిష్కారం చేయవలసిన మార్కెటింగ్ అధికారులు, జిల్లా కలెక్టర్ పరిష్కారం చేయకుండా గత 15 రోజుల నుండి వ్యవసాయ మార్కెట్ గేటుకు తాళం వేయడం దారుణమ న్నారు. మార్కెట్ మూసి వేయడం వలన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతుల అత్య అవసరాల రిత్యా కొంత మంది రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునే పరిస్థితి ఉందని ఈ రకంగా మార్కెట్ గేటుకు తాళం వేయించడం వలన రైతులు నేరుగా రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని అమ్ముకునే క్రమంలో క్వింటాకు కేవలం 1600 రూపాయలకు కొనుగోలు చేస్తూ దోచుకుంటు న్నారన్నారు. ఇదే మార్కెట్ పై ఆధారపడి జీవిస్తున్న హమాలి కార్మికులు, దడువాయి కార్మికులు, చీపురుతో పని చేసే మహిళలు, కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కాబట్టి కార్మికులకు ఒక్కొక్కరికి 50 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ యాసంగి సీజన్లో సుమారు 30 శాతం పంటలు ఎండిపోయాయని గత మూడు రోజుల నుండి అకాల వర్షాల వలన జిల్లా పరిధిలో ధాన్యం తడిసి ముద్దయిందని తడిసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎటువంటి షరతులు లేకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వాతావరణ వర్షాభావ పరిస్థితుల రీత్యా అప్పటి కప్పుడు వరికోయించి తెచ్చిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు మార్కెట్లో ధాన్యం కొనే విధంగా ట్రేడర్స్ ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమం సందర్భంగా పోలీసు అధికారులు రైతు సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తు పై విడుదల చేసిన తర్వాత రైతు సంఘం ముఖ్య నాయకత్వం జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మార్కెట్లో విక్రయించుకునే విధంగా అన్ని విధాలుగా చర్యలు చేపడతా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట మల్లయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొత్కనూరి ఉపేందర్, తెలంగాణ అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు ఆది సాయన్న, చొప్పరి సోమయ్య, నాయకులు బోడ రాములు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేపల్లి సుధీర్ కుమార్ సోమవారం రోజు వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో మొదటి సెట్టు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి గుడిపూడి గోపాలరావు బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి రాయపర్తి జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ ఎంపీటీసీ ఐత రామచందర్ పార్టీ నాయకులు గార నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాహనం ఢీకొని డీసీఎం డ్రైవర్ మృతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గుర్తు తెలియని వాహనం ఢీకొని డీసీఎం డ్రైవర్ దేవన బోయిన కృష్ణయ్య (55) మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం హాలియా గ్రామానికి చెందిన మృతుడు వృత్తిరీత్యా డిసిఎం డ్రైవర్ గా పనిచేస్తున్నాడని సోమవారం తెల్లవారుజాము ఒంటిగంట ప్రాంతంలో దామరచర్ల మండల కేంద్రంలో తన వాహనానికి టైర్ల షాపు వద్ద పంక్చర్ వేయించుకొని డీసీఎం పక్కన నిలబడి ఉండగా మిర్యాలగూడ నుండి గుంటూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య పద్మ, ఇద్దరు కుమారులున్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

# ప్రకాశ్‌గౌడ్‌ను వారించిన కెటిఆర్

## కాంగ్రెస్‌లో చేరకుండా అడ్డుపుల్ల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరడంపై సందిగ్ధత నెలకొంది. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆయనను బుజ్జగించి, వెనక్కి తగ్గేలా చేశారని ప్రచారం సగుతోంది. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరే నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గౌడ్ కాంగ్రెస్‌లో చేరతారంటూ గత కొద్దిరోజులుగా వినిపించిన వార్తలకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. అయితే ప్రకాష్‌గౌడ్ వ్యతిరేక వర్గం మాత్రతం కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. మూడు రోజుల కింద సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరికపై ప్రకాష్ గౌడ్ సుముఖత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ అధిష్టానం ఆయనతో చర్చలు జరిపింది. ఎమ్మెల్యేతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. కేటీఆర్‌తో భేటీ అనంతరం ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రకాష్ గౌడ్ చేరిక వాయిదా వాడినట్లైంది. అయితే ఎమ్మెల్యేకు చెందిన వ్యతిరేక వర్గం మాత్రం కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంది. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్లో ఎమ్మెల్యేపై తిరుగుబాటు చేసిన కార్పొరేటర్లను కాంగ్రెస్ తమ పార్టీకి చేర్చుకోనుంది. ఇటీవలే ప్రకాష్ గౌడ్ దగ్గరి వ్యక్తి మహేందర్ గౌడ్‌ను మేయర్ పదవి నుంచి ప్రకాష్ గౌడ్ వ్యతిరేక వర్గం దింపేసింది. దాదాపు 22 మంది కార్పొరేటర్లలో 16 మంది కార్పొరేటర్లు ప్రకాష్ గౌడ్‌కు వ్యతిరేకంగా వ్యవహరించారు. ఆ 16 మంది కార్పొరేటర్లు మరికాసేపట్లో కాంగ్రెస్ గూటికి చేరనున్నారు.

# సింగరేణి కార్మికులకు కెసిఆర్ అండ

## బిఆర్ఎస్‌తోనే సమస్యల పరిష్కారం

## ప్రచారంలో మాజీమంత్రి కొప్పుల వెల్లడి

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రం సాధించాక నాడు కేసీఆర్ సింగరేణి కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించారని మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌కే-7,ఆర్‌కే-7ఎన్‌టీ గనుల వద్ద కార్మికులతో కలిసి గేట్ మీటింగ్‌లో పాల్గొన్నారు.ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ..సింగరేణి కార్మికులు ఉద్యమ సమయంలో ఎంతో చురగ్గా పాల్గొన్నారు. ÷లంగాణ వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కరించడంతో బీఆర్ఎస్‌కు, సింగరేణి కార్మికులకు అవినాభావ సంబంధం ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణిని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నుతున్నది. దీనిని అడ్డుకోవాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. సింగరేణి కార్మికుడిగా 26 సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉంది. నాకు ఒక్క అవకాశం ఇస్తే సింగరేణి కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకనవుతానని హామీనిచ్చారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# పెళ్లి పీటలు ఎక్కిన మసూద నటుడు.. వధువు ఎవరో తెలుసా.?

టాలీవుడ్ నటుడు మసూద ఫేమ్ తిరువీర్ పెళ్లి చేసుకున్నాడు. తన జీవితంలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించాడు. కల్పనారావ్ అనే అమ్మాయితో ఆదివారం తిరువీర్ ఏడడుగులు వేశాడు. ఇక ఈ వివాహం తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగినట్లు తెలుస్తుంది. ఇక ఈ విషయం తెలిసిన సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా తిరువీర్‌కు పెళ్లి రోజు శు భాకాంక్షలు తెలుపుతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని మామిడిపల్లి తిరువీర్ సొంత ఊరు.





# ఎవరీ అవధూత?

'కల్కి 2898 ఏడీ' ఏ తరహా సినిమా? ఇందులో ప్రభాస్, కమల్‌హాసన్, అమితాబ్‌ల పాత్రలు ఏంటి? సినిమా మొదలైన నాటి నుంచి నేటి వరకూ ఈ ప్రశ్నలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సోషల్ మీడియాలో అయితే ఈ సినిమా కథ గురించి ఎవరికి తోచింది వాళ్లు రాసుకుంటూ ఉన్నారు. నిజానికి దర్శకుడు నాగశ్విన్ ప్రేక్షకుల ఊహలకు అందని స్థాయిలో ఈ కథను రాసుకున్నాడని సమాచారం. ప్రభాస్, వైజయంతీ మూవీస్ కెరీర్‌లోనే అత్యంత గ్రాండియర్‌గా ఉండే సినిమా 'కల్కి 2898 ఏడీ' అని ఫిల్మ్‌నగర్ టాక్. ఇది శ్రీమద్భాగవతం చెప్పిన భవిష్యత్ పురాణానికి దృశ్యరూపం అని సమాచారం. కథానుగుణంగా ఇందులో అమితాబ్ వయసు వేల సంవత్సరాలు ఉంటుందని తెలుస్తున్నది. అందుకు తగ్గట్టుగానే, మాసిన వస్త్రాలతో, నిర్జీవమైన శరీరంతో%ూ% వేల సంవత్సరాల భువన వైభవాలకూ, క్షామాలకూ సాక్షిగా కనిపిస్తాడట అమితాబ్. ఆదివారం విడుదలైన గ్లింప్స్ అందుకు అద్దం పట్టింది. ఇందులో ఆయన కారణజన్ముడిగా దర్శనమిచ్చాడు. ఓ క్షణకాలంపాటు యంగ్ అమితాబ్ ఈ గ్లింప్స్‌లో సాక్షాత్కరించడం విశేషం. ఈ గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయని చెప్పక తప్పదు.

# భిన్న మనస్తత్వాల ప్రయాణం

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రధాన పాత్రలుగా రూపొందిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. శివ పాలడుగు దర్శకుడు. హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మాతలు. ఈ చిత్రం టీజర్‌ని శనివారం విడుదల చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ ఈవెంట్‌కి దర్శకుడు అజయ్ భూపతి అతిథిగా హాజరై యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. ఇది సినిమాగా అనిపించే జీవితమని, కథే ఇందులో హీరో అని, తాము పాత్రలం మాత్రమేనని అజయ్‌ఘోష్ అన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు కనెక్టయ్యే సినిమా ఇదని, భిన్న మనస్తత్వాలున్న ఇద్దరి ప్రయాణమే ఈ సినిమా కథ అని చాందినీ చౌదరి చెప్పారు. సహకరించిన నిర్మాతలకు దర్శకుడు శివ పాలడుగు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా నిర్మాతతో పాటు, యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు.



# హైదరాబాద్‌లో గేమ్‌చేంజర్ హంగామా

రాజకీయం, నమ్మకద్రోహం, అనుబంధం, సామాజికస్పృహ.. ఈ నాలుగింటితో మిళితమైన పొలిటికల్ థ్రిల్లర్ 'గేమ్‌చేంజర్'. దర్శకుడు ఎస్.శంకర్ తెరకెక్కించిన జెంటిల్‌మేన్, భారతీయుడు, ఒకేఒక్కడు, అపరిచితుడు చిత్రాల్లో ఉండే సామాజిక చైతన్యం ఇందులో కూడా ఉంటుందని తెలుస్తున్నది. రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో అంజలి, కైరా అద్వానీ కథానాయికలు. శ్రీకాంత్ ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారు. సోమవారం నుండి ఈ సినిమా చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో మొదలుకానున్నట్టు సమాచారం. రామ్‌చరణ్, ఎస్‌జే సూర్య, నవీన్‌చంద్రలతో పాటు మరికొందరు ఈ షెడ్యూల్‌లో భాగం కానున్నట్టు తెలుస్తున్నది. కథానుగుణంగా కీలకమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో తెరకెక్కించనున్నారు శంకర్. భారీ అంచనాలున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో విడుదల కానుంది. సునీల్, సముద్రఖని ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: తమన్.

# సినిమా చూశాక బాధ అనిపించింది

మాజీ ప్రపంచసుందరి మానుషి చిల్లర్ తన తాజా చిత్రం 'బడే మియా చోటే మియా' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నది. ఇందులో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'కొన్ని పరిస్థితులు గొప్ప అకాశాలను కూడా వదులుకునేలా చేస్తాయి. నిజానికి సందీప్‌రెడ్డి వంగా 'కబీర్‌సింగ్'లో నేనే చేయాలి. అప్పుడు నేను మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకొని ఫెస్టివల్ మూడ్‌లో ఉన్నాను. ఆ సమయంలో 'కబీర్‌సింగ్' కాల్ వచ్చింది. పూర్తి వివరాలు తెలుసుకోకుండానే 'నో' చెప్పేశాను. ఆ తర్వాత తెలిసింది. అది షాహిద్‌కపూర్ సినిమా అని. చాలా బాధ పడ్డాను. సినిమా చూశాక ఇంకా బాధ అనిపించింది. సందీప్‌రెడ్డి వంగా గ్రేట్ డైరెక్టర్. ఆయన అభిమానిని అయిపోయాను. సందీప్ సినిమాలో చాన్స్ వస్తే మాత్రం వదులుకోను.' అంటూ చెప్పుకొచ్చింది మానుషి. ఇంకా చెబుతూ ' 'యానిమల్' ఎక్సలెంట్ మూవీ.



# కాంతార 2లో మోహన్‌లాల్?

'కేజీఎఫ్' తర్వాత కన్నడ సినిమా ఖ్యాతిని మరింత పెంచిన సినిమా 'కాంతార'. ఏమాత్రం అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం దేశవ్యాప్తంగా సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఈ సినిమా దర్శకుడు, హీరో, నిర్మాత అయిన రిషబ్‌శెట్టి ప్రస్తుతం 'కాంతార 2' తీసే పనిలో ఉన్నారు. ఇది 'కాంతార'కు సీక్వెల్ కాదు.. ప్రీక్వెల్. 'కాంతార'కు ముందు జరిగిన కథ అనమాట. అత్యంత ప్రతిష్టాత్మకంగా రిషబ్‌శెట్టి తెరకెక్కించనున్న ఈ చిత్రంలో కొందరు స్టార్లు కూడా భాగం కానున్నట్టు తెలుస్తున్నది.



# పెద్ద రథంపై సీతారాముల ఊరేగింపు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



రంగశాయిపేట శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయం లో సోమవారం రోజున స్వామి వారి తిరుకళణ బ్రహ్మోత్సవం పురస్కరించుకొని రథోత్సవము ఎంతో వైభవంగా నిర్వహించారు. ముందు పెద్ద రథంపై హనుమంత, గరుడ, శేష, అశ్వ, హంస వాహనాలను సీత రామ చంద్రస్వామి వారల ఉత్సవ మూర్తులను పెద్ద రథం పై అలంకరించి రధబలిని నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు తర్వాత పెద్దరథం రంగశాయిపేట లోని పురవీధులలో పర్యటించి భక్తులకు అనుగ్రహించగా దేవస్థాన,. ఫౌండ్రి ట్రస్టు వారి గృహం ముందు తిరుమంగళ హారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పెద్ద రథాన్ని లాగడానికి పోటీపడి వారిభక్తి ని చాటుకున్నారు. జైశ్రీరాం అనే రామనామాన్ని జపిస్తు రథాన్ని లాగారు దేవాలయంముందుకు పెద్ద రథం వచ్చిన తర్వాత ఆలయ స్థల దాతలు దొరవారు మంగళ నీరాజనాలు సమర్పించి కుంభహారతి 'సమర్పించి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను దేవాలయం లోపలికి మంగళ వర్ణముల నడుమ ప్రవేశించారు. ఇదే రోజు రాత్రి స్వామివారికి పుష్పయాగాన్ని దేవత ఉద్వాసన ధ్వజపట ఉద్వాసన 12 సేవలు ఎంతో ఆధ్యాత్మిక వాతవరణంలో జరిగింది కార్యక్రమంలో ఆలయ ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరామ నరసింహమూర్తి శాస్త్రి బోలు గొడ్డు అనిల్ వద్దిరాజు ప్రశాంత్ పాలకుర్తి రవళి సుమన్ గొల్లపెల్లి సరిత సుదర్శన్ విలాసాగరం శీను చిన్న సోమ మనోహర్ శంకేసి అనిల్ వల్పదాసు కృష్ణ ఆలయ ప్రధాన పూజారి తిరుమల శ్రీధరాచార్యులు కురుమ కుల కరసేవకులు చిగిరి పూర్ణచందర్ మండల నాగేశ్వరరావు బండ సాంబయ్య మండల రాంబాబు కమ్మరి గొడ్ల మంగలి కులస్తులు స్వామివారి సేవలో తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంటు అభ్యర్థి..గులాబీ శ్రేణులతో కలెక్టర్కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న...జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి...




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి కలెక్టరేట్ కార్యాలయంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య,"పైళ్ల శేఖర్ రెడ్డి గార్లతో కలిసి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

## పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలి ...ఎంపిడిఓ శేషగిరిశర్మ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా మంజూరైన ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం. శేషగిరి శర్మ కోరారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని ఆలగడప జడ్పిహెచ్ ఎస్, కాల్వపల్లి తండా, అయిలాపురం, గోగువారిగూడెం, కుంటకిందితండా మండల పరిషత్ ప్రాధామికొన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద త్రాగునీటి వసతి కల్పించే, పాఠశాల స్లాబ్ పెచ్చులు ఊడిన చోట ప్లాస్టరింగ్ చేయటం, తరగతి గదులల్లో లోపల ప్లాస్టరింగ్, కృంగిన ఫ్లోరింగ్ ను కాంక్రీట్ వేసి సమానం చేయటం, మేజర్, మైనర్ మరమ్మతులు, తరగతి గదులలో కరెంటు సదుపాయం కల్పించడం, బాలికలకు నూతన టాయిలెట్స్ నిర్మించుట. పాత, పని చేయని టాయిలెట్స్ పునరుద్ధరించుట మొదలగు పనులు వేగవంతంగా చేయాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారి పాఠశాలలో మంజూరు చేయబడ్డ పనులు వేగవంతంగా పాఠశాలలు పునః ప్రారంభం లోపల పూర్తి చేయాలని కోరారు.



# వ్యూహాత్మక, అరుదైన కీలకమైన ఖనిజాల అన్వేషణ





















## జియస్ఐ శిక్షణా సంస్థ కార్యాలయంలో శిక్షణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జియస్ఐ శిక్షణా సంస్థ కార్యాలయంలో 22 నుండి 25 వరకు "నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ పోర్టల్, కీలకమైన మరియు వ్యూహాత్మక ఖనిజాల కోసం అన్వేషణ యొక్క అధునాతన సాంకేతికతలు" అంశంపై శిక్షణ కార్యశాలని నిర్వహిస్తోంది.ఖనిజ అన్వేషణ ప్రాజెక్టులకు ముఖ్యంగా వ్యూహాత్మక, అరుదైన మరియు క్లిష్టమైన ఖనిజాల అన్వేషణకు జియో సైంటిస్టులకు అవసరమైన జ్ఞానం మరియు సాధనాలను అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.ఈ శిక్షణ కార్యశాల మొదటి రోజు "నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ పోర్టల్ గురించి శిక్షణతో ప్రారంభమవుతుంది. తదుపరి మూడు రోజులు వ్యూహాత్మక, అరుదైన మరియు క్లిష్టమైన ఖనిజాల అన్వేషణకు కావాల్సిన అధునాతన పద్ధతులపై శిక్షణ ఉంటుంది.అదనపు కార్యదర్శి లోహియా మాట్లాడుతూ నేషనల్ మినరల్ ఎక్స్ప్లోరేషన్ ట్రస్ట్ కి సమర్పించేటప్పుడు ప్రాజెక్ట్ ప్రతిపాదనల రూపకల్పన మరియు ఆమోదం సమయంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి పాల్గొనే వారితో చురుకుగా సంభాషించారు.కీలకమైన మరియు వ్యూహాత్మక ఖనిజాల కోసం అన్వేషణలో అధునాతన పద్ధతులపై వాటాదారులకు అధిక నాణ్యత శిక్షణను అందించడానికి జియస్ఐ శిక్షణా సంస్థ కట్టుబడి ఉంది అని డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ విభాగాధిపతి అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర గనుల మంత్రిత్వ శాఖలు మరియు ఇతర ప్రైవేట్ నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్ప్లోరేషన్ ఏజెన్సీల నుండి మొత్తం 64 మంది భూ శాస్త్రవేత్తలు హాజరయ్యారు. తొలుత సంజయ్ లోహియా, అదనపు కార్యదర్శి, గనుల మంత్రిత్వ శాఖ 4 రోజుల శిక్షణ కార్యశాలని జనార్దన్ ప్రసాద్, డైరెక్టర్ జనరల్, డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, వివేక్ కుమార్ శర్మ, డైరెక్టర్ సమక్షంలో ప్రారంభించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్, డైరెక్టర్లు, కోర్ ఫ్యాకల్టీ సభ్యులు, అధికారులు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్. మల్లేష్ గంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పోరాడుతున్న జహంగీర్ ను గెలిపించాలి



**చేర్యాల,ఏప్రిల్ 22 అక్షిత ప్రతినిధి:**

కష్ట జీవుల పక్షాన నిరంతరం పోరాడుతున్నా సిపియం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం చేర్యాల మండలం చుంచన కోట గ్రామం లో సిపిఎం నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం పోరాడుతున్న ఎర్రజెండా సిపిఎం కు ఓటు వేసి భువనగిరి ఎంపీగా జహంగీర్ ని గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. ఎన్నిక ముందు వివిధ పార్టీ ల అభ్యర్థులు ఆరిద్ర పురుగుల వలె వస్తారని, ఓట్ల ద్వారా గెలిచాక కనిపించకుండా పోయి స్వలాభం కోసం పార్టీ లు మారుతున్నారని అన్నారు. ఆస్తులు కాపాడుకునేందుకే పార్టీలు మారే నాయకుల కన్నా, పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నా ఎండీ జహంగీర్ ని ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటికొండ రవి, మండల నాయకులు గొర్రె శ్రీనివాస్, రమేష్,ఆముదాల రంజిత్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ ర్యాంకర్ సాయి అలేఖ్య ను అభినంధించిన బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత






**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష-2023 లో 938 వ ర్యాంక్ సాధించిన ఖమ్మం జిల్లాకు చెందిన సాయి అలేఖ్య సోమవారం బీసీ స్టడీ సర్కిల్ కి విచ్చేసి గ్రూప్ 1,2,3,4డీఎస్సీ ఉచిత శిక్షణను అభ్యసిస్తున్న అభ్యర్థులకు గ్రూప్స్ మరియు సివిల్ సర్వీసెస్ పరీక్ష విధానంపై అభ్యర్థులతో ముఖాముఖి నిర్వహించి తగు సలహాలు సూచనలను అభ్యర్థులకు అందించారు.ఈ సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జి శ్రీలత సాయి అలేఖ్య ను అభినందించి సత్కరించారు. సాయి అలేఖ్య సాయి అలేఖ్య తల్లిదండ్రులు ఫ్యాకల్టీ మరియు స్టడీ సర్కిల పాల్గొన్నారు.



## ఖమ్మంలో స్వతంత్ర అభ్యర్దుల నామినేషన్ల హావా

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలు కమ్మ రెడ్డీ వెలమ వంటి సామాజీక వర్గాలకే పెద్ద పీట వేస్తుండటం కాంట్రాక్టర్ల కు వ్యాపార వేత్తలకు మాత్రమో టిక్కేట్లు ఇస్తుండటంతో ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కార్యకర్తలు నాయకులు ఏండ్లకు ఏండ్లు పార్టీలో జెండాలు మోసి మోసి సేవలందించినా టిక్కేట్లు ఇవ్వకపోవటంతో బరిలో ఉండేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మంలో నాలుగో రోజు అత్యధికంగా 11 మంది స్వతంత్ర అభ్యర్దులు నామినేషన్ దాఖలు చేశారు.చివరి రెండు రోజుల్లో మరింత మంది స్వతంత్ర్య అభ్యర్దులు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు హమాచారం.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 23 ఏప్రిల్ 2024
పేజీలు : 8



## వ్యవసాయ పంటలకు మద్దతు ధర తీసుకువస్తాం



వార్త 7లో

# గులాబీకి గుడ్ బై

**మిర్యాలగూడలో కేసిఆర్ పర్యటనకు ముందు 'బిఆర్ఎస్" కు భారీ షాక్**

మాజీ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, మైనార్టీ జిల్లా నాయకుడు, నీటి సంఘం మాజీ చైర్మన్ ల రాజీనామా

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తాం

నియోజకవర్గంలో భారీ చేరికలు

గార్లపార్టీ నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే బిఎల్ఆర్ నాయకత్వంలో పనిచేస్తాం

రఘువీర్‌రెడ్డిని గెలిపిస్తాం

వంగాల నిరంజన్ రెడ్డి

వార్త 2లో





## ప్రకృతి పరిరక్షణ తోనే మానవాళికి మనుగడ

వార్త 8లో



## ఖమ్మం - కోదాడ రూట్‌లో ప్రయాణమంటే నరకమే

వార్త 2లో

-పట్టించుకోని పాలకులు స్పందించని అధికారులు



## పోటు రమేష్ బాబు ఆశయ సాధనకు కృషి చేద్దాం

వార్త 8లో

## ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో నాల్గో రోజు 11 మంది నామినేషన్లు దాఖలు



వార్త 2లో

## సివిల్ సర్వీసెస్‌లో 938 వ ర్యాంక్ సాధించిన సాయి అలేఖ్యను అభినంధించిన కలెక్టర్ గౌతమ్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష-2023 లో 938 వ ర్యాంక్ సాధించిన జిల్లాకు చెందిన సాయి అలేఖ్య సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సాయి అలేఖ్య ను అభినందించి సత్కరించారు. సాయి అలేఖ్య బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్) గ్రామ వాస్తవ్యులు కాగా ఆమె తండ్రి పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ సాయి అలేఖ్య తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.






## మూడు గ్రామాల్లో చలివేంద్రాలు ప్రారంభం...

వార్త 8లో

# గులాబీకి గుడ్ బై

**మిర్యాలగూడలో కేసిఆర్ పర్యటనకు ముందు ‘బిఆర్ఎస్” కు భారీ షాక్**

**మాజీ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, మైనార్టీ జిల్లా నాయకుడు, నీటి సంఘం మాజీ చైర్మన్ ల రాజీనామా**

**కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తాం**

**నియోజకవర్గంలో భారీ చేరికలు**

**గార్లపార్టీ నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే బిఎల్ఆర్ నాయకత్వంలో పనిచేస్తాం**

**రఘువీర్ రెడ్డిని గెలిపిస్తాం**

**వంగాల నిరంజన్ రెడ్డి**

**మిర్యాలగూడ, అక్షితప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రచారపర్వం జోరుగా కొనసాగుతున్న వేళ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మిర్యాలగూడ పర్యటనకు వస్తున్న సమయంలో బిఆర్ఎస్ భారీ షాక్ తగిలినట్లు అయింది. మిర్యాలగూడ నియోజ కవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరు పార్టీని వీడుతుం డడంతో పార్టీ నాయకులు, శ్రేణులు అయోమయనికిగురవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి, అభ్యాస్ విద్యా సంస్థల చైర్మన్, మిర్యాలగూడ 25 వ వార్డు కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మాదర్ బాబాలు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమేనని, నియోజకవర్గవ్యాప్తంగా బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయన్నారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మేమం దరము మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి, కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవకులు,మిర్యాలగూడ నియోజ కవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) నాయకత్వంలో పనిచేసేందు కుగాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డికి దేశంలోనే అత్యధిక మెజార్టీని అందించడమే లక్ష్యంగా సమిష్టి కృషి చేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే న్యాయం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సీనియర్ నాయకులు మదార్ బాబాలు మాట్లాడుతూ సబ్బండవర్గాలసంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అండగా ఉంటామని, పార్లమెం ట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో నీటి సంఘం మాజీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు మునీర్,గౌస్ ఖాన్, తులసి, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొడంగల్ సీఎం రేవంత్ రెడ్డి రాక

**సీఎం పర్యటనను విజయవంతం చేయాలి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గునాథ్ రెడ్డి.**

**కోడంగల్, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం ఒకటి గంటలకు తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ గురులోకమ సందు బాలాజీ జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధికారులు వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సీఎం పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తూ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి**

సోమవారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ ఫేస్ 2 కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మరియు పాల్గొన్నారు.





## ఖమ్మం -కోదాడ రూట్ లో ప్రయాణమంటే నరకమే

**-పట్టించుకోని పాలకులు స్పందించని అధికారులు**



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో మహాలక్ష్మీ పథకం తర్వాత బస్సులలో మహిళా ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరిగింది.సరిపడా బస్సులు లేవు.ఉన్నవన్ని పాత డొక్కు బస్సులు.నిత్యం వేల మంది ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా పట్టించుకోవటం లేదని ప్రయాణీకులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**ఖమ్మం-కోదాడ రూట్ లో ప్రయాణం నరకమే**

ఖమ్మం బస్టాండ్ లో నిత్యం కోదాడ రూట్ లో ప్రయాణీకుల సంఖ్య ఏక్కువగా ఉంటుంది.గతంలో 3 ప్లాట్ పాం ఉండగా ప్రయాణీకులు ఏక్కువగా ఉన్నారని ఖమ్మం బస్టాండ్ కోదాడ రూట్ కు కోదాడ బస్టాండ్లలో ఖమ్మం రూట్ కి చివరి ప్లాట్ పాం లు కేటాయించారు. బస్టాండ్ లో బస్సులో సీట్ల కోసం ప్రయాణీకులు రన్నింగ్ బస్సుల వెంట పరుగులు పెడుతున్నారు. ప్రమాధాలుబుజరిగే అవకాశాలు ఉన్నాయి.53 మంది ఏక్కాల్సి బస్సులో 100 మంధి కి పైగా ప్రయాణీస్తున్నారు. కాలం చెల్లిన బస్సులు నడవలేక నడుస్తున్నాయి. బస్సులు పుల్ గా నిండటంతో వరంగల్ సూర్యాపేట క్రాస్ రోడ్లో మరియు వెంకటగిరి రోడ్డు వద్ద బస్సులు నిలపటం లేదని ప్రయాణీకులు వాపోతున్నారు.ఈ విషయం పై డిఎం ను వివరణ కోరగా కోదాడ రూట్ లో బస్సుల కోరత ఉందని ప్రస్తుతం బస్సుల సంఖ్య పెరగటం లేదని డ్రైవర్లు కండక్టర్ల కోరత ఉందని మా పరిధిలో ఏమి లేదని తెలిపారు.జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆధనపు ఆర్డినరీ ఎక్స్ప్రెస్ బస్సులు ఖమ్మం డిపోకు కేటాయించి ప్రయాణీకుల ఇబ్బందులను తీర్చాలని ప్రయాణీకులు వేడుకుంటున్నారు.

## ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో నాల్గో రోజు 11 మంది నామినేషన్లు దాఖలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో నాల్గో రోజు సోమవారం నాడు (11) నామినేషన్లు స్వీకరించినట్లు ఖమ్మం రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17- ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థిగా దండా లింగయ్య 3 సెట్లు తేజావత్ జోగు రాము స్వతంత్ర అభ్యర్థిగా 2 సెట్లు అంతోని సురేష్ బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా ఒక సెట్ ఎదురుగట్ల చిట్టిమల్లు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ ఉళ్లేంగుల యాదయ్య ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఒక సెట్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ మద్దిశెట్టి ఎర్రప్ప(అజయ్ ) స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ మద్దినేని అనిల్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్ పేర్కొన్నారు.



# రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించుకోవాలి...

## పీహెచ్సీలో ఓపీ సేవలను పెంచాలి

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, జిల్లాలోని తరిగొప్పుల మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డు రూంను పరిశీలించారు. అలాగే రికార్డులను తనిఖీ చేసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. అంతేకాకుండా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధరణికి సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం స్థానిక (తరిగొప్పుల మండలం) కేజీబీవీ (బాలికల) పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహారీ గోడ, గేట్, విద్యుత్, తదితర మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకం కింద పిల్లలకు అందించే భోజనం గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని సిబ్బందికి సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా స్థానిక (తరిగొప్పుల మండలం) అబ్దుల్ నాగారం గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, ధాన్యం తేమ శాతం (17%)గా ఉండాలని వివరించారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర (ఏ గ్రేడ్ - రూ. 2203, కామన్ గ్రేడ్ - రూ. 2183) పొందాలని తెలిపారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని స్థానిక వాసి అయిన రైతు నరేష్ స్పందిస్తూ.. తమకు అర ఎకరం పొలం ఉందని, పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఈ నెల 21వ(నిన్న) తేదీన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా, తేమ శాతం ఎక్కువగా ఉన్నందున 17 శాతానికి రావాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సూచనల మేరకు కొనుగోలు కేంద్రంలో ఆరబోసినట్లు తెలియజేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేవని, అధికారులు సహకారం అందిస్తున్నారని, ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు వివరించారు. అనంతరం నర్మెట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ ల గురించి ఆరా తీశారు. పీహెచ్సీలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని సూచించారు. రక్తపరీక్షలు సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు.ఈ పరిశీలనలో మండల తహసీల్దార్ కిష్టయ్య, ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి, పీహెచ్సీ మెడికల్ అధికారి డా. స్టెల్లా, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అబ్జర్వర్ సాయన్ దెబర్మ కు స్వాగతం పలికిన కలెక్టర్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ( ఎన్నికల వ్యయ పరిశీలకులు ) సాయన్ దెబర్మ కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్... మర్యాదపూర్వకంగా మొక్క అందించి స్వాగతం పలికారు.సోమవారం జిల్లాకు విచ్చేసిన ఎన్నికల అబ్జర్వర్ జిల్లా అధికారు లతో సమావేశమయ్యారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల పై అధికారులతో చర్చించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల అధికారు లు పోలీసు అధికారులు నిఘా పెంచాల న్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి సీతారాములు, ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, నోడల్ అధికారి పంచాయతీరాజ్ ఈ ఈ చంద్రశేఖర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దామెరలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## - జాతరకు ముస్తాబైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని దామెర గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి వార్షికోత్సవ ములు స్వస్తిశ్రీ క్రోజీనామా సంవత్సర చైత్ర శుద్ధ పౌర్ణమి మంగళవారం నాడు ఉదయం 6 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము విగ్రహాభిషేకం, బుధవారం నాడు ఉదయం 8



గంటల నుండి 11 గంటల వరకు రథోత్సవ ఊరేగింపు జరుపబడును భక్తులు గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్లతోటి మంగళ వాయిద్యాలతోటి కోలాటాలతో డీజే పాటల తోటి స్వామివారి రథోత్సవం ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుపబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని ఆ భగవంతున్ని వేడుకోవాలని తాజా మాజీ సర్పంచ్ దామెర యాదగిరి భక్తులకు కోరారు. ఇట్టి బ్రహ్మోత్సవాలు గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా జరుపబడును.

# జహంగీర్ గేలుపు భువనగిరి అభివృద్ధికి మలుపు...

## కమ్యూనిస్టు ల గేలపు....ప్రజా పోరాటాల గేలుపు....

## సిపిఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్....

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలి, సీపీఐ(ఎం), భువనగిరి నియోజ కవర్గం అభ్యర్థి జహంగీర్ గేలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్ అన్నారు. సోమవారం రోజున జనగామ జిల్లా పసరమడ్ల గ్రామం లో జహంగీర్ ను గేలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వామపక్షాల బలాన్ని పెంచాలని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం ఏర్పడేలా చూడాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చిందని,కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా సాగించిన పాలనతో లౌకికవాద, ప్రజాస్వామ్య, భారత రిపబ్లిక్ ఉనికే ప్రమాదంలో పడిన నేపథ్యంలో 2024 లోక్సభ ఎన్నికలు జరుగుతున్నాయని, రాజ్యాంగానికి నాలుగు మూల స్తంభాలుగా భావించే లౌకికవాద ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం వ్యవస్థలను ఒక పద్ధతి ప్రకారం ధ్వంసం చేసే క్రమాన్ని నేడు భారతదేశం తిప్పి కొట్టాలని, ప్రభుత్వ యంత్రాంగాన్ని, పార్లమెంట్లో తనకున్న మెజారిటీని దుర్వినియోగం చేస్తూ, నిరంకుశవాద, మతోన్మాద మోడీ ప్రభుత్వం దేశంలోని కార్మికుల హక్కులను నాశనం చేసేందుకు ఫాసిస్ట్ పద్ధతులను ఉపయోగిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలో కెల్లా అత్యంత అసమానతలు కలిగిన సమాజాల్లో ఒకటిగా మారుస్తోందని, మరోపక్క ప్రజలను మతపరంగా విభజించేందుకు విషపూరితమైన తన మతోన్మాద సిద్ధాంతాలను ప్రయోగిస్తోందని, ఆ ప్రయత్నాలకు వ్యతిరేకంగా భారతదేశాన్ని కాపాడేలా ఈ లోక్సభ ఎన్నికలు జరుగుతున్నా యని, ఈ ఎన్నికలను ఉపయోగించుకొని బీజేపీని మరియు దాని మిత్రపక్షాలను ఓడించడమే ప్రతి దేశభక్తుని కర్తవ్యంగా భావించాలని, ప్రతీ కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ మన సిపియం విధానాలను ప్రజలవద్దకు తీసుకెళ్ళి మన అభ్యర్థి కామ్రేడ్ యండి జహంగీర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమం లో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సాంబరాజు, యాదగిరి,గ్రామ శాఖా కార్యదర్శి మల్లేష్, నాయకులు యాదయ్య, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే బిజెపి ప్రథమ ఎజెండా...

## గల్లి గల్లి లో ఓట్లు వేస్తే ఢిల్లీలో మోడీ వస్తాడు...

## భువనగిరి గడ్డపై కమలం జెండా ఎగురవేసి బూర నర్సయ్య గౌడ్ ను పార్లమెంటుకు పంపించాలి...

## జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్...బేజాడి బీరప్ప పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ గారి ప్రధానమంత్రి కావాలంటే బచ్చన్నపేట మండలంలోని ప్రతి బూత్ లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారి కమలం పువ్వు గుర్తు మీద ప్రతి ఒక్క ఓటర్ మహాశయుడు గల్లీలో ఓటేస్తే ఢిల్లీలో మోడీ వస్తాడు ఈరోజు బిజెపి గ్రామాలకు ఏం చేసింది అని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఒకసారి ఉదాహరణకు ఇవి చూడండి. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు...



ఉచిత రేషన్ బియ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, వీధి దీపాలు , చెత్త సేకరణ, గ్రామీణ ఉపాధి హామీ, గ్రామాల లో సి .సి రోడ్లు, రైతు వేదిక, నర్సరీ లో మొక్కల పెంపకం, బాలింతలకు పౌష్టిక హాహారం, స్మశానాక వాటికా, డంపింగ్ యార్డ్, మన కరోనా వాక్సిన్ , ఉజ్వల గ్యాస్ యోజన, కిషన్ సమ్మాన్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఈశ్రం కార్డు, జన్ ధన్ ఖాతాలు, అటల్ భీమా యోజన, రైతులకు ఎరువులపై సబ్సిడీ, సుకన్య సమృద్ధి యోజన, నూతన గ్రామ పంచాయితీలకు బిల్డింగ్ లు, గ్రామీణ సడక్ యోజన, ముద్ర లోన్ పథకాలు..ఇలాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది, కార్యకర్త సోదరులు కూడా ప్రతి ఓటర్ ను కలిసి మనం చేసిన పనులు మొదలగునవి ఉన్నాయి. మన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మహిపాల్, మండల సీనియర్ నాయకులు పెండెం నాగేష్, సీతారాములు, మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కు అధిక సంఖ్యలో తరలిరావాలి

## – బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**



భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కు బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భువనగిరి కోట మీద ఎగిరేది బిజెపి జెండానే అని అన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్. జయశంకర్ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు డాక్టర్ కె లక్ష్మణ్ రాజ్యసభ సభ్యులు...ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు. జిల్లా నుండి బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున నామినేషన్ ర్యాలీలో పాల్గొనాలని మచ్చ వివాకర్ రెడ్డి అన్నారు.

# అమ్మవారి దయ, కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి..

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి....**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గ్రామం లో శ్రీ శ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ,ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు విఠల్ లు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం



గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామదేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు.అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ంలో పాల్గొనడం అదృష్టకరం అన్నారు. ప్రజలపై అమ్మవారి చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో ఆల యాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన ం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్,సోఫా కాలనీ కాలనీ వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న అవార్డు ప్రకటించాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఖమ్మం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలు చాటి చెప్పిన మహనీయుడు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కి భారతరత్న అవార్డు ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని భారత రాష్ట్రపతి కి పోస్ట్ కార్డుల ద్వారా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ కోదాడ తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు తమ అభ్యర్దనను తెలియజేయడం జరిగింది దానిలో భాగంగా ఈరోజు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర కోదాడ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు గుడిమళ్ల నరసింహారావు కోటి లక్ష్మి గుడిమళ్ల దివ్య ప్రదీప్ కుమార్ రామారావు విజయరామ్ తదితరులు పాల్గొని ఎన్టీ రామారావు కి భారతరత్న ప్రకటించాలని పోస్ట్ కార్డు ద్వారా తెలియపరచడం జరిగినది ఇంతటి మహొన్నతమైన కార్యక్రమంఏర్పాటు చేసిన కేతినేని హరీష్ చంద్ర కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు....చెల్లింపుల్లో అలసత్వం వద్దు...జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. సోమవారం చివ్వేంల మండలం వల్లభాపురం లోని పి.ఏ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు చిడిమట్ల వెంకన్న తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతు తో మాట్లాడారు . కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలని అలాగే కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 89,598.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అలాగే చెల్లింపులు దాదాపు రూ. 60 కోట్లకు పైగా చేశామని అన్నారు. జిల్లాలో అకాల వర్షాలు పడుచున్నందున తార్పాలిన్లు అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని అలాగే మండల , ప్రత్యేక అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే లారీల ద్వారా దిగుమతి చేసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే టాబ్ ఎంట్రీ చేయాలని రైతులకు చెల్లింపుల్లో ఆలస్యం చేయొద్దని సూచించారు. అన్ని కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం, కాంటాలు , గొనె సంచులు, తార్పాలిన్లు తప్పక ఉండాలని ఆదేశించారు. తదుపరి కోదాడలో తమ్మర బండపాలెం లోని శ్రీ ధనలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్ ను తనిఖీ చేసి పెండింగ్ సి.ఎం.ఆర్. సత్వరమే ఎఫ్.సి.ఐకి అందించాలని మిల్లులో గల స్టాక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ సూర్యనారాయణ, డి.ఎస్.ఓ మోహన్ బాబు, తహాశీల్దార్లు కృష్ణయ్య, సాయి గౌడ్, మిల్లు యజమాని ఎన్. నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ లో అడుగుపెట్టిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

## కుటుంబ సభ్యులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి పూజ చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల శాసనసభ కార్యాలయం (ప్రజా భవన్) కు సోమవారం నాడు కుటుంబ సభ్యులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజ చేసి, ప్రజా భవనంలోకి అడుగుపెట్టిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్రి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా భవనంలో ప్రతి బుధవారం రోజు అధికారులతో సమావేశమై ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గల సమస్యలపై ఆరా తీసి, ఆ సమస్యలకు పరిష్కారం దిశగా మళ్లీ బుధవారం రోజు అధికారులతో సమావేశమై సమస్యకు పరిష్కారం ఏమైందని అడిగి తెలుసుకుంటానని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు, ప్రతి సామాన్య మానవునికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య అయినా మీ ముందరే అధికారులను పిలిపించి, సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మహిపాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్పర్సన్ కప్పరి స్రవంతి చందు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జడ్పీటిసిలు, ఎంపీపీలో, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేటి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కు అధిక సంఖ్యలో తరలిరావాలి....అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భువనగిరి కోట మీద ఎగిరేది బిజెపి జెండానే అని అన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్. జయశంకర్ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు డాక్టర్ కె లక్ష్మణ్ రాజ్యసభ సభ్యులు...ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు) పాల్గొంటారని అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున నామినేషన్ ర్యాలీలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు కందుకూరి నవీన్ గౌడ్, మినలాపురం జలంధర్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, మండల సీనియర్ నాయకులు సీతారాములు, భాస్కర్, పెండెం నగేష్, పాల్గొన్నారు.

## కట్కూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం...

## బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించండి...

ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి శ్రేణులుమండలంలోని కట్కూరు గ్రామంలో ఓబీసీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కేంద్ర పథకాలను ప్రతి ఇంటింటా కరపత్రాలు ఇస్తూ బిజెపి ప్రవేశపెట్టిన పథకాలను మహిళలకు వృద్ధులకు తెలియపరుస్తూ... బిజెపి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి మూడవసారి ముచ్చటగా మోడీని ప్రధానమంత్రిగా చేయడమే మన ముఖ్య ఉద్దేశమని తెలియపరుస్తూ.... భువనగిరి పార్లమెంటు అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎనుగుల రామయ్య, బూత్ అధ్యక్షులు బి ఐలయ్య, నరసయ్య, కార్యకర్తలు బాలకృష్ణ, కరుణాకర్, శివకుమార్, ధనుంజయ్, కుమార్, హరి, తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి వివాహానికి అందె విజయ్ దంపతుల పుస్తె మట్టెలు



**చేర్యాల,ఏప్రిల్ 22 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన నిరుపేద కుటుంబం అయిన చెక్కిళ్ళ కనకయ్య - లక్ష్మీ ల ద్వితీయ కూతురు దివ్య వివాహానికి, సంఘ సేవకులు, ఉపాధ్యా యులు అందె విజయ్ కుమార్- అమల దంపతులు అమ్మాయి వివాహానికి పుస్తె మట్టెలను అందించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఇలాంటి పేదవారికి సహాయం చేయడంలోనే మనకు సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.

# చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కి తరలి రండి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, మహిళా సోదరీమణులకు, వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ మెంబర్లకు, బస్తి కమిటీ మెంబర్లకు, మిత్రులకు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు విజ్ఞప్తి చేసిన విషయం ప్రియతమ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమక్షంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ రాజేంద్ర నగర్ లోని తహసీల్దార్ కార్యాలయంలో 23.04.2024 మంగళవారం రోజున ఉదయం 10.00 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు.కావున ఈ యొక్క కార్యక్రమానికి హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకా రులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళా సోదరీమణులు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి చేసారు.



# ప్రతిఘటన పోరాటాన్ని ఎత్తి పడదాం

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. మార్క్ ఇస్తూ మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి, సిపిఐ ఎంఎల్ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం వెలిదండ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు జెండా ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ 1969 లో ఏప్రిల్ 22న సిపిఐ - సిపిఎం పార్టీలు అనుసరించిన రివిజన్ ఇస్తూ నయా రివిజినిస్టు విధానాలను తిరస్కరించి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, చార్మి, జిందార్, తరిమెల, నాగిరెడ్డి, దేవులపల్లి నాయకత్వంలో సిపిఐ ఎంఎల్ పార్టీని స్థాపించారని అన్నారు. పీడితుల పక్షాన నిలబడి దొరలు పటేళ్లు భూస్వాముల కు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయని భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూములను కోటి గ్రామాలను నిర్మించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది విప్లవకారులు పీడిత ప్రజల కోసం తమ ప్రాణాలను దృడపాయంగా త్యాగం చేశారని తెలిపారు. దేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం సిపిఐ ఎంఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్, ఐఎఫ్టియు నాయకులు కామల్ల శ్రీను, మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య, చింతమల్ల అంజయ్య, పాలూరి సూర్యం, పోటు శ్రీహరి, జనగాని లక్ష్మయ్య, సిహెచ్ పర్వతాలు, చామకూరి వెంకటి, శ్రీనివాస్ రెడ్డి, పోటు అనసూర్య, పోటు మంగమ్మ, పిల్లుట్ల మట్టమ్మ, వల్లభ పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో మియాపూర్ డివిజన్ నాయకులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

పార్లమెంట్ ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీల ప్రచారం కూడా ఊపందుకుంది చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో బైక్ ర్యాలీ తో దూసుకుపో తున్నారు అధికారం లో ఉన్న పార్టీగా ప్రజా స్వామ్య విలువలు కలిగిన కాంగ్రెస్ పార్టీకి ప్రజా పాలనను చూసిన ప్రజలు అడుగడుగునా రంజిత్ రెడ్డి కి బ్రహ్మ రథం పడుతున్నారు. శేరిలింగంపల్లి సెగ్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ నియోజక వర్గం లోని బలమైన నాయకులను పార్టీ పటిష్టతకు ప్రభావం చూపే వారిని పార్టీ వైపు తిప్పుకొని పార్టీ తీర్థం పుచ్చుకునే లా చేయడం లో సఫలీకృతం అయ్యారు అనడం లో అతిశయోక్తి లేదు అని ప్రచారంలో పాల్గొన్న మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ కె. ప్రభాకర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థికి శేరిలింగంపల్లి లక్షా మెజారిటీ ఇవ్వాలనే కృత నిశ్చయంతో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు కలసి పని చేస్తున్నారు. అలాగే మిగతా ప్రత్యర్థి పార్టీలు కాంగ్రెస్ పార్టీ విజయాన్ని, రంజిత్ రెడ్డి గెలుపును ఆపలేరు అని సవాల్ చేశారు. గడగడపకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారం ముమ్మరంగా సాగుతున్నదని ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్ లను డివిజన్ కార్యదర్శి ఎం.సాయికుమార్ గౌడ్ కలసి ప్రచార కమిటీ సభ్యుల పని తీరును వివారించారు.

# గర్భిణీ స్త్రీల సంరక్షణలో పల్లె వైద్యుల సేవలు అత్యంత ప్రదానం డీఎంహెచ్ఓ,డా,వెంకట రమణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఐఎంఏ మీటింగ్ హాల్లో జిల్లాలోని వైద్యాధికారులతో పల్లెదావకాన డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి మూడు పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అందించవలసిన ధనుర్వాతా టీకా, ఐరన్ ఫోలిక్ యాసిడ్ గోళీలు వివిధ పరీక్షలు నిర్వహించి తగు సేవలు అంది అందించి వైద్యాధికారిచే పరీక్షలు నిర్వహించి వారిని మానసికంగా ప్రభుత్వ దావకానలో ప్రసవించేటట్లు వారి కుటుంబానికి, వారికి మానసి కంగా సిద్ధం చేసి తల్లి బిడ్డల ఆరోగ్య బాగుండేటట్లు అవగాహన కల్పించాలని తెలిపినారు.ఎవరైనా ప్రభుత్వ దావకానలో ప్రసవాలు పొందినట్లయితే వారికి ఎం సి హెచ్ కిట్టు ఉచితంగా ఇవ్వబడునని తెలిపినారు. కొంతమంది అవగాహన లేకపోవడం వలన ప్రవేటు దావకానక వెళ్లి ఆర్థికంగా నష్టపోయి అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు చేయించుకోవడం మానివేయాలని కోరినారు.ప్రైవేటు ఆసుపత్రులు అనవసరమైన అబార్షన్లు ,సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహిస్తే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు .మరియు జిల్లాలో ప్రతి ప్రైవేటు హాస్పిటల్ ను రిజిస్ట్రేషన్ చేసుకొని నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని తెలుపుతూ, ఎవరైనా గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండ తీవ్రత క్రమంగా ఎక్కువ వేడి గాలులు వీచడం వలన పెరుగుతున్నదని, వడదెబ్బ తలగకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, ఎవరైనా సరే వడదెబ్బకు గురి అయినప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, మూత్రము గాడ పసుపు రంగులో ఉండి మంట రావడం ,పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్లి లక్షణాలు కనిపిస్తాయి.వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి చేర్చి ,శరీరాన్ని చల్లని నీటిలో తడిపిన గుడ్డతో తూవాళ్ళని సూచించారు. అదేవిధంగా ఎండ దెబ్బ తలిగిన వారికి ఉప్పుతో కలిపిన మజ్జిగ, చల్ల కొబ్బరినీళు ,, నిమ్మరసం, గ్లూకోజు ,ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించి సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించి ప్రధమ చికిత్స చేసిన తర్వాత దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపినారు.వడదెబ్బ తలగకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగరాదని, పిల్లలు ఆటలు ఆడరాదని, తప్పని పరిస్థితిలో బయటికి వెళ్ళవలసి వస్తే గొడుగు గాని, టోపీ గాని ,తెల్ల రోమాలు గాని తప్పక ధరించాలని కోరినారు.నీరు ఇతర ద్రవపదార్థాలను ఎక్కువ



తీసుకోవాలని తెలిపినారు.మత్తు పానీయాలు తీసుకోరాదని ముఖ్యంగా పిల్లలు, వృద్దులు అనారోగ్యంతో బాధపడేవారు వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు.ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రము, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామపంచాయతీలో, ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు.అవసరం ఉన్నవారు ఉపయోగించుకొని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని ప్రజలను కోరినారు .అంతేకాకుండా వేసవికాలంలో వచ్చే చర్మవ్యాధులకు దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరినారు.వడదెబ్బ కొరకు జిల్లావ్యాప్తంగా రెస్పాండ్ టీములను 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ,118 ఆరోగ్య ఉప కేంద్రాలలో ,రెస్పాండ్ టీమ్లను ఏర్పాటు చేయడము జరిగినదని తెలిపినారు రిగర్భిణీ స్త్రీలకు అందించే సేవలు క్రమ పద్ధతిలో అందించి మాతా శిశు మరణాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని కోరినారు ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేటట్లు చూడాలని సిబ్బందిని కోరినారు రక్తపోటు, మధుమేహము, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన వ్యాధుల కొరకు 30 సంవత్సరాలు నిండిన వార ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం వారు అందించే ఉచిత సేవలను వినియోగించుకొని ఆర్థికంగా నష్టపోకుండా తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. మరియు ప్రతి పీఎస్సీలో వైద్యాధికారులు అన్ని రకాల సేవలు అందించి ఉత్తమ ఆరోగ్య కేంద్రాలుగా నమోదు చేసుకోవడానికి ఎన్కాస్ వారు ప్రతి ప్రాధనలకు ముందు ఉండాలని కోరినారు.డాక్టర్ ప్రకాష్ ,అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుందర్ సింగ్, డిప్యూటీ డిఎంహెచ్వో, డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారం డాక్టర్ ఆచార్య డాక్టర్ విజయకుమార్ వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నరసింహారెడ్డి డిప్యూటీ డెమో అనిల్ కుమార్ విజయలక్ష్మి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# లింగయ్య గౌడ్ కు నివాళు లర్పించిన జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, సూర్యాపేట టీవీ రిపోర్టర్ ఐతబోయిన రాంబాబు తండ్రి అయితబోయిన లింగయ్య గౌడ్ (80) కు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పెన్ పహాడ్ మండలం నాగుల పాటి అన్నారం లో లింగయ్య మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ నెమ్మాది బిక్షం, పిఎసిఎస్ నాతల జానకి రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి బిక్షం, రాపర్తి మహేష్ కుమార్, దనియకుల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# వ్యవసాయ పంటలకు మద్దతు ధర తీసుకువస్తాం

## -ఖమ్మం మార్కెట్ యార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు





**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

రైతులు పండించిన ప్రతీ పంటకు మద్దతు ధర ఇవ్వటానికి చట్టం తీసుకురావాలని తాను పార్లమెంటులో డిమాండ్ చేశానని సిట్టింగ్ ఎంపీ అయిన నామ నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని రైతులకు మద్దతు ధర ఇవ్వాలని పార్లమెంటులో పోరాడానని రైతులకు నామ వివరించారు. చట్టాలుంటే రైతులకు మద్దతు ధరపై హక్కు ఉంటుంది. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకుండా కేంద్రం మొండివైఖరి అవలంభించడం వల్ల రైతులకు తీరని నష్టం జరుగుతుందని నామ చెప్పారు.

**కాంగ్రెస్ కరవు తీసుకువచ్చింది**

కాంగ్రెస్ తెచ్చిన కరవు వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని నామ నాగేశ్వరరావు చెప్పారు. రైతు సమస్యలు పరిష్కరించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఉండాలని అన్నారు. "రైతుల సమస్యలపై బీజేపీ, కాంగ్రెస్ ఏమీ మాట్లాడరు, వడ్లు కొనాలని మాట్లాడాలని మేం డిమాండ్ చేశాం. బీఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే తెలంగాణ రైతుల గొంతుక వినిపిస్తాం, రైతుబంధు ఫ్రీ కరెంటు, తెలంగాణ రైతు బిడ్డకు రైతుకు అండగా ఉంటాం. మద్ధతుధరకు చట్టబద్ధత తీసుకువస్తాం"అని నామ నాగేశ్వరరావు వివరించారు.

**మీరే రావాలి అన్న రైతులు**

కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని పలువురు రైతులు చెప్పారు. కేసీఆర్ హయాంలో ఎండాకాలంలో సాగు నీరు అందిందని, రైతుబంధు ఆగలేదని రైతులు పేర్కొన్నారు. అందుకే రైతుల సంక్షేమం కోసం ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో మీరే రావాలి అని రైతులు ముక్తకంఠంతో చెప్పారు.

**రైతులతో మాట్లాడిన నామ**

పెట్టుబడి ఎంత అయిందని, గిట్టుబాటు ధర వస్తుందా అని నామ రైతులను ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రావడం లేదు. మేమే నష్టపోతున్నాం 300రూపాయల కూలీ అయిందని రైతులు ఆవేదనగా చెప్పారు. వైరస్ వల్ల దిగుబడి తగ్గింది. రవాణ ఖర్చుల భారం పడుతోందని రైతులు నామకు చెప్పారు. తాము మార్కెట్ అభివృద్ధి చేసి రైతులకు, హమాలీలకు సౌకర్యాలు కల్పించామని నామ గుర్తు చేశారు.

**రైతుల కష్టాలు విన్నాను**

మిర్చికి ఖమ్మం నంబర్ వన్ మార్కెట్ అని తాను రైతుల బాధలు విన్నానని నామ చెప్పారు. పెట్టుబడి పెరిగిందని, మద్దతు రేటు రాలేదని, పురుగుమందుల ధరలు పెరిగాయని రైతులు చెప్పారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని నామ చెప్పారు. "వరి చాలా దిక్కులా దెబ్బతింది, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశాం, రైతుబంధు ఇవ్వలేదు, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయలేదు, హామీల హామీలు ఇచ్చి ఓట్ల కోసం మోసపుచ్చారు." అని నామ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత మాటేటి నాగేశ్వరరావు చిన్ని కృష్ణారావు సతీష్ నరేష్ మెంతుల శ్రీశైలం కోలేటి నవీన్ గునుగుంట్ల వాసు తాళ్లూరి శ్రీనివాస్ చీకటి రాంబాబు కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

# స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి: బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. వరంగల్ పరిధిలోని పలు ప్రాంతాలలో సోమవారం కమీషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కరీమాబాద్ దసరా రోడ్డు, గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద స్మార్ట్ సిటీ లో భాగం గా కొనసాగుతున్న పనులను కమీషనర్ పరిశీలించి వేగం గా పూర్తి చేయాలన్నారు. నాయుడు పెట్రోల్ పంప్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం రోడ్ ప్రధాన రహదారి ప్రాంతం లో నిర్మిస్తున్న గ్రాండ్ ఎంట్రన్స్ పనులను కమీషనర్ పరిశీలించారు. కొనసాగుతున్న ఉర్సు ట్యాంక్ బండ్ పనుల పురోగతిని స్మార్ట్ సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకొని వేసవి కాలం లోగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. అంతకు ముందు ఇదే ప్రాంతం లో కొనసాగుతున్న 5 ఎం ఎల్ డి ఎస్ టి పి ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మురుగునీటి శుద్ధీకరణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర హెచ్ ఓ రమేష్ ఈ ఈ లు శ్రీనివాస్ సంజయ్ కుమార్ డి ఈ లు రవికిరణ్ సారంగం కృష్ణ మూర్తి ఏ ఈ మోజామిల్ శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జీవితం ఎంతో ఆదర్శనీయం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నీతి నిజాయితీ శ్రమ విలువలతో కూడిన ఏ వ్యక్తి జీవితమైనా ఎంతో ఆదర్శమని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే అమరజీవి కామ్రేడ్ నర్రా అశోక జీవితమని ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. అమరజీవి కామ్రేడ్ నర్ర అశోక్ సంతాప సభ ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర అధ్యక్షతన ఖిలా వరంగల్ తూర్పు కోటలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మనిషి జన్మించడం చనిపోవడం సర్వసాధారణమే అయినప్పటికీ జీవించిన కాలంలో ఆచరించిన పద్ధతులు కలకాలం నిలిచిపోతాయని నేటి సమాజంలో స్వార్థపూరిత విధానాలతో పెరిగిపోతున్న అనైతిక పద్ధతులకు పూర్తి భిన్నంగా కామ్రేడ్ నర్రా అశోక్ నీతి నిజాయితీ విలువలతో కట్టుబడి శ్రమను నమ్ముకుని జీవించి ఓట్లు సీట్లు అధికారం కోసం కాకుండా ప్రజల కోసం ప్రజల పక్షాన పోరాడే ఎం సి పి ఐ (యు) సభ్యుడిగా కార్మిక నాయకుడిగా సామాజిక ప్రజా ఉద్యమాల కోసం నిలబడిన గొప్ప వ్యక్తి అన్నారు. అవినీతి అనైతిక రాజకీయాలను అలాంటి వ్యక్తులను సమాజం నుంచి దూరం చేయాలని ఎంతో ఆలోచించేవాడని పార్టీ కార్మిక రైతు ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడంలో నిబద్ధతతో కృషి చేశారని ఆయన లేని లోటు ఎంతో తీరనిదని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర సభ్యులు గోనె కుమారస్వామి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సహాయ కార్యదర్శి నర ప్రతాప్ జిల్లా నాయకులు మంద రవి పార్టీ వరంగల్ పార్లమెంట్ సభ్యులు మాస్ సావిత్రి ఐఎఫ్టియు జిల్లా బాధ్యుడు గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక నాయకుడు పాలకుర్తి సత్యం పార్టీ నాయకులు కందికొండ కుమారస్వామి ఐతమ్ నాగేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య రాయినేని ఐలయ్య అమరజీవి నర్రా అశోక్ కుమారులు రాజేష్ రంజిత్ కూతురు శిరీష లతోపాటు స్థానికులు పాల్గొన్నారు.




# వరంగల్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన క్రీడాకారుడు పోగుల అశోక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి గా అంతర్జాతీయ క్రీడాకారుడు పొగుల అశోక్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కు ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమం లో తహసీల్దార్ గుండాల నాగరాజు,ఇక్బాల్, యాకదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# పోటు రమేష్ బాబు ఆశయ సాధనకు కృషి చేద్దాం

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

సిపిఐ సీనియర్ నాయకులు , నిస్వార్థపరుడు, నీతికి, నిజాయితీకి మారు పేరు అమరజీవి కామ్రేడ్ పోటు రమేష్ బాబు అని వారి ఆశయ సాధనకు మనందరం పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ పార్టీ కార్యకర్తలను కోరారు. సోమవారం గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో కామ్రేడ్ పోటు రమేష్ బాబు 12 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాట యోధుల కుటుంబం లో జన్మించి, వారి వారసుడిగా, ఈ సమాజ మార్పు కోసం, సమ, సమాజ సాధనే ధ్యేయంగా, విద్యార్థి దశనుండే కాలేజిలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు గా విద్యార్థి ఉద్యమాలను నిర్వహించాడని, అనంతరం గరిడేపల్లి మండల సిపిఐ నాయకుడిగా, ప్రజలెదుర్కొంటున్న అనేక సమస్యల పై పోరాటలను నిర్వహించి, ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేసి పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళ్ల లా అందుబాటులో ఉండేవారన్నారు. ఈ సమాజ మార్పు కొరకు పని చేసి, చిన్న వయసులోనే అమరుడు కావడం భాధాకరమని, ఆయన అన్నారు. అంతకుముందు రమేష్ బాబు విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా నాయకులు, వారి సోదరులు పోటు పూర్ణచంద్రరావు,వారి సతీమణి పోటు పద్మ, వారి కుమారుడు పోటు కృష్ణ బాబు,కుమార్తె పోటు సింధు, సిపిఐ గ్రామ కార్యదర్శి తిరగమళ్ళ కిరణ్, సిపిఐ మండల నాయకులు కట్టా అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పగడాల శ్రీనివాస్, బాల శౌరి, నవీన్ చారీ, దార మట్టయ్య, సైదులు, ఏఐవైఎఫ్ నాయకులు దార ప్రభాకర్, పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో చలివేంద్రాలు ప్రారంభం...

## స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రామారావు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఏప్రిల్, మే, నెలలో వేసవి కాలం దృష్ట్యా గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు... జనగామ జిల్లా బచ్చన్నపేటమండలంలోని పడమటి కేశపూర్, మన్సానపల్లి, సాల్వాపూర్ గ్రామాలలో ప్రత్యేక అధికారి డాక్టర్ రామారావు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలోని ప్రధాన చౌరస్తా, బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో గ్రామాల నుండి వివిధ పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు రంజన్లు ఏర్పాటు చేసి చల్లని మంచినీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పడమటి కేశపూర్ పంచాయతీ కార్యదర్శి నరేష్, మన్ సాన్ పల్లి కార్యదర్శి కిరణ్, సాల్వాపూర్ పంచాయతీ కార్యదర్శి మధు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి పరిరక్షణతోనే మానవాళికి మనుగడ

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

ప్రకృతి పరిరక్షణ తోనే మానవాళికి మనుగడ ఉంటుందని జలసాదన సమితి జాతీయ అధ్యక్షులు, దుశార్ల సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు తెలిపారు.సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని కక్కిరేణి గ్రామంలో నిర్వహించిన ధరిత్రి దినోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యం,విచ్చలవిడిగా వినియోగమవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు వినియోగంతో భూమి దెబ్బ తింటుంది. సహజ వనరుల వినియోగం అదుపు తప్పింది.వనాల కొత్త, తీరా వ్యవస్థల విధ్వంసం తో పర్యావరణం దెబ్బ తింటుంది.మానవ తప్పిదాలు వల్ల గాలి, నీరు, నెల కాలుష్యానికి గురవుతున్నాయి. ఫలితంగా మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని భూమినీ కాపాడుకోవాలని ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సహజ వనరులను కాపాడుకోవడం తో పాటు, భూతాపం కట్టడికి చర్యలు తీసుకోవాలి. విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి కోరుతూ ధరిత్రి దినోత్సవ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి అనంతరం ధరిత్రి ప్రతిజ్ఞ తో పాటు ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ కుడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అక్షర అనాధ ఆశ్రమ నిర్వాకుడు మేదరి కిరణ్ కుమార్ , సామాజిక కార్యకర్త వేముల సైదులు,సిఐడిసి ఇన్స్ట్రక్టర్ మెట్టు మధు, రాధ , అజ్మద్ , అర్జున్ , డేమో నవ్య , కన్నెబోయిన యాదయ్య, విజయలక్ష్మి , సైదమ్మ , కనకమ్మ , యశోద , అనిత , అశ్విని , అఖిల , సరిత , నర్మద , అశ్విని , మమత తదితరులు పాల్గొన్నారు.

# బావమరిదిని చంపిన బావకు జీవిత ఖైదు

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలము మాధాపూర్ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి వెంకటేశం, తన భార్య కృష్ణవేణితో తరచుగా గొడవ పడుతుండేవాడు. 24 -12 -2021 రోజున గొడవ పడుతున్న సమయంలో కృష్ణవేణి అన్న రాచకొండ రమేష్ తన బావ యగు ఎర్రబెల్లి వెంకటేశును ఎందుకు గొడవ పడుతున్నావని అడగగా, ఎర్రబెల్లి వెంకటేశం కోపంతో తన బావమరిది యగు రాచకొండ రమేష్ ను ఇటుకతో తీవ్రంగా గాయపరిచాడు. గాయాలైన రాచకొండ రమేష్ ను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మరణించిన రమేష్ భార్య రాచకొండ అనిత తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా, ఫిర్యాదును క్రిమినల్ కేసుగా రిజిస్టర్ చేసిన అప్పటి సీఐ బి. నవీన్ రెడ్డి, ఎస్సై ఎల్. మధు బాబులు కేసు విచారణ జరిపారు. కేసు జిల్లా ప్రధాన న్యాయస్థానములో పూర్తి స్థాయిలో విచారణ జరిపిన పిదప నేరం రుజువు కావడంతో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు, నేరస్తుడైన ఎర్రబెల్లి వెంకటేశంకు జీవిత ఖైదు, పది వేల రూపాయల జరిమానా విదిస్తూ సోమవారం తీర్పు ఇచ్చారు. కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా జి. శ్రీనివాస్ రెడ్డి, తుర్కపల్లి కోర్టు కానిస్టేబుల్ అశోక్ విధులు నిర్వర్తించారు.

# రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికలలో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు అన్నారు.ఎస్సి సెల్ నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ గా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లును నియమించడంతో సోమవారం మండల కేంద్రంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పుట్టల (కొమ్ము) వెంకన్న, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డిలు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నల్గొండ పార్లమెంటు పరిధిలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడుగా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని లక్ష పైచిలుకు మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి,ఎన్ ఎస్ యు ఐ నాయకులు బొంగర్ల వినోద్, వేములపల్లి మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు పుట్టల జానయ్య, పగడాల వెంకన్న, కోట సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే బెల్టు పోటీలో చేర్యాల విద్యార్థుల ప్రతిభ

**చేర్యాల,ఏప్రిల్ 22 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇంద్రానగర్ పాఠశాలలో కరాటే బెల్ట్ టెస్ట్ జపాన్ కరాటే షాటో ఫెడరేషన్ తెలంగాణ చీఫ్ మరియు ప్రెసిడెంట్ ఎమ్మెస్ పాషా సెన్సయి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కరాటే బెల్టు టెస్ట్ పోటీలలో చేర్యాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కరాటే టెస్టులో ప్రతిభను కనబరిచారు.అనంతరం కరాటే పోటీలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

